VISALAANDHRA Phone No. 75301 ఉదయం *** Regd. No. H/VJ47

విశాలాంధ్ర

సంపుటి 27 సంచిక 192 | విజయవాడ 16—11—1977 బుధవారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	కౌంటర్లద్వారా	రోడ్డుద్వారా
నెల చందా	9_20	9_80
మూడు నెలలు	27_60	29_40
ఆరు నెలలు	55_20	58_80
సంవత్సరం	110_40	117_60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే పత్రికను.

సంజయ్‌గాంధీ పత్రాసుతో ఢిల్లీలో నవీన్‌చావ్లా ఇష్టారాజ్యం :

షా కమిషన్ ముందు వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 15

అత్యవసర పరిస్థితి కాలంలో ఢిల్లీ పరిపాలనా యంత్రాంగాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ కార్యదర్శి శ్రీ నవీన్ చావ్‌లా తన గుప్పిటిలో వుంచుకున్నారని, ఆయన అంత అధికారం చెలాయించటానికి శ్రీ సంజయ్‌గాంధీ కారణమని నేడు షాకమిషన్‌కు తెలియచేయబడింది.

అత్యవసర పరిస్థితి కాలంలో ప్రధాన మంత్రి కార్యాలయానికి సంయుక్త కార్యదర్శిగా బదిలీచేయబడటానికి ముందు కొన్ని నెలలపాటు ఢిల్లీ చీఫ్ సెక్రటరీగా పని చేసిన శ్రీ జె. కె. కౌల్లా నేడు కమిషన్ ముందు సాక్ష్యం యిచ్చారు.

జస్టిస్ షా అడిగిన ఒక ప్రశ్నకు కౌల్లా సమాధానం చెబుతూ ఎదయినాఒకవిషయంలో శ్రీ నవీన్‌చావ్‌లాకు అవకాశ వుందంటే ఆ విషయంలో శ్రీ సంజయ్‌గాంధీకి అవకాశ వున్నట్లు ఆ కాలంలో అందరు భావించే వారని అన్నారు.

ఆ రోజులలో వున్న అసాధారణ పరిస్థితులలో లెఫ్టినెంట్ గవర్నర్ పని విధానంలో కూడా మార్పు వచ్చిందని అన్నాడు.

ఏ విషయానికి సంబంధించి ఆయన అడిగిన స్పష్టమైన అదేశాలు ఇవ్వటానికి జడుడు, శ్రీ నవీన్‌చావ్‌లాతో సంప్రదించి సంబంధించి అప్పటి ప్రధాని శ్రీమతిఇందిరా గాంధీకి అనేక పుత్తరాలు వ్రాశానని అయితే ఒక్కదానికి కూడా సమాధానం రాలేదని చెప్పారు. ఈ విషయంపై స్వయంగా శ్రీమతి గాంధీని కలుసుకున్నా పరిపాలనం లేకపోయిందని, అప్పటి హోం మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి కూడా ఈ విషయంపై వ్రాయాలని చేశానని అన్నారు.

భవనాన్ని వెంటనే స్వాధీనం చేసుకుంటున్నట్లు 1975 ఆగస్టు 30వ తేదీన డైరెక్టర్‌కు ఉత్తర్వులు జారీ చేయబడ్డాయని కేసు పూర్వరంగాన్ని తెలియజేసే పత్రంలో పేర్కొనబడింది.

కేంద్రంలోని హాస్టర్‌లోగల వారి వి, యితరులను బలవంతంగా ఖాళీ చేయించడం జరిగింది. హాజవిడిగా బలవంతంగా భవనంలో వుంటున్న వారిని ఖాళీ చేయించినప్పటికీ కొన్ని నెలలపాటు భవనం ఖాళీగావుంది. 1975 నవంబరు 25న ఢిల్లీ పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్‌కు భవనాన్ని అప్పగించారు. అయితే తమకు తెలిసినంత వరకు 1976 సెప్టెంబరులో ఎ. ఐ. సి. సి. ఈ భవనాన్ని అద్దెకు తీసుకునేదాకా అది ఖాళీగానే వున్నదని కేంద్రం డైరెక్టర్ శ్రీ శుక్లా కోరారని కమిషన్‌కు తెలియజేయబడింది.

1975 ఆగస్టు 30 వ తేదీన భారత రక్షణ, అంతరంగిక భద్రతా చట్టం క్రింద "ఐక్య యువక్ కేంద్రం" భవనాన్ని స్వాధీనం చేసుకున్న సమయానికి వేరు నిదారణ ప్రారంభమైనసందర్భంగా పై విషయం తెలియచేయ బడింది.

కేంద్ర మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కృష్ణమూర్తి జడ్జి సౌమ్యంయిస్తూ భవనం స్వాధీనానికి ముందు యిష్టం వచ్చినట్లుగా చేయాలని చెప్పివారని అన్నారు.

విశ్వయువక్ కేంద్ర భవనం స్వాధీనం

కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలకు శిక్షణఇచ్చే నిమిత్తం, ఎన్నికల సందర్భంగా పార్టీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించటానికి మల్టీనేషనల్ యూత్‌సెంటర్ (విశ్వయువక్ కేంద్రం) భవనాన్ని ఎ. ఐ. సి. సి. నిమిత్తం స్వాధీనం చేసుకోబడిందని షా కమిషన్‌కు తెలియచేయబడింది.

శ్రీ సంజయ్ గాంధీతో సంప్రదించి ఆ భవనాన్ని ఉపయోగించుకోవాలని భావిస్తున్నామని, అందుచేత వెంటనే భవనాన్ని తనకు అప్పగించాలని అన్నట్ట రేడియో సమాచార శాఖ మంత్రి శ్రీ వి. సి. శుక్లా కోరారని కమిషన్‌కు తెలియజేయబడింది.

శ్రీ సంజయ్ గాంధీతో సంప్రదించి తనకు అప్పగించాలని అన్నట్ట రేడియో సమాచార శాఖ మంత్రి శ్రీ వి. సి. శుక్లా కోరారని కమిషన్‌కు తెలియజేయబడింది.

1975 ఆగస్టు 30 వ తేదీన భారత రక్షణ, అంతరంగిక భద్రతా చట్టం క్రింద "ఐక్య యువక్ కేంద్రం" భవనాన్ని స్వాధీనం చేసుకున్న పటనప్పటి నేడు నిదారణ ప్రారంభమైనసందర్భంగా పై విషయం తెలియచేయ బడింది.

కేంద్ర మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కృష్ణమూర్తి జడ్జి సౌమ్యంయిస్తూ భవనం స్వాధీనానికి

(మిగతా 5 వ పేజీలో)

"సీనియారిటీకి ప్రాధాన్యత లేదు"

సుప్రీమ్‌కోర్టు జడ్జీల నియామకంపై శ్రీ శాంతిభూషణ్

న్యూఢిల్లీ, నవంబరు 15

ఇటీవల ఇద్దరు హైకోర్టు న్యాయమూర్తులను సుప్రీమ్‌కోర్టు న్యాయమూర్తులుగా నియమించటాన్ని న్యాయ శాఖామంత్రి శ్రీ శాంతిభూషణ్ నేడు లోక్‌సభలో సమర్థించుకున్నారు. సుప్రీమ్‌కోర్టు న్యాయమూర్తుల నియామకం విషయంలో సీనియారిటీకి ఏనాడూ, ప్రాధాన్యత యివ్వడం జరగలేదని ఆయన అన్నారు.

సుప్రీంకోర్టు లేదా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల నియామకం విషయంలోనే సీనియారిటీకి ముఖ్యమైన ప్రాధాన్యత వుంది. అంతేకాని న్యాయమూర్తుల విషయంలో సీనియారిటికి ప్రాధాన్యత లేదని అన్నారు.

ఇటీవల జరిగిన రెండు నియామకాలకు ముందు 59 నియామకాలు జరిగాయని, వాటిలో 29కేసుల విషయంలో సీనియారిటేని పాటించడం జరుగలేదని అన్నారు. రెండు కేసుల విషయంలో వారినుండే వేరుగా ఇద్దరిని న్యాయమూర్తులుగా నియమించడం రిగింది.

ఇటీవల జరిగిన రెండు నియామకాలు సుప్రీమ్‌కోర్టు ప్రధాన న్యాయమూర్తి సిపారసులకు, రాజ్యాంగంలోని 124(2)అర్టికల్ లోనున్నవిధానానికు లోబడి జరిగాయని శ్రీయుతులు జి. వి. రెడ్డి, వి. పాడు విలేకరుల ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. వాస్తవానికి ఈ విషయానికా విషయంలో సుప్రీంకోర్టుకు చెందిన ఇద్దరు సీనియర్ న్యాయమూర్తులను కూడా సంప్రదించడం జరిగిందని అన్నారు.

కావలివద్ద ఆర్.టి.సి బస్సు ప్రమాదంలో పది మంది చిన్న పిల్లల దుర్మరణం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, నవంబరు 15

కావలి సమీపాన గురువారం జరిగిన ఆర్. టి. సి. బస్సు ప్రమాదంలో పదిమంది చిన్న పిల్లలు మరణించారని యిక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నాయి.

కావలికి 9 కిళ్ళ దూరంలో బస్సు రోడ్డుపక్కగల ఒక చెరువులో పడిపోగా ఈ దుర్ఘటన సంభవించిందని తెలుస్తున్నది. పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపూర్ డిపోకు చెందిన బస్సు తిరుపతి నుండి నర్సాపూర్ తిరిగి వస్తున్న సమయంలో యిది జరిగింది.

మరణించిన వారందరూ చిన్న పిల్లలే. వసి పావలమండి పది సంవత్సరాల లోపు వయసు గల బాల బాలికలు విజయవాడకు చెందిన శ్రీ మద్దాల రామచంద్రయ్య తన రెండు సంవత్సరాల కుమార్తె అరుణను, ఐదు సంవత్సరాల దాడిని యీ ప్రమాదంలో పోగొట్టుకొన్నారు. ఇదువరి మృత దేహాలను చేట ఉదయం యిక్కడకు తీసుకువచ్చారు.

ఏలూరుకు చెందినకాయి నలుగురు పిల్లలూ ప్రమాదంలో మరణించారు. 12 సంవత్సరాల వాసు, 8 సంవత్సరాల రమేష్, 6 సంవత్సరాల జ్యోతి, 4సంవత్సరాల శైలజ మరణించారు. వీరంతా శ్రీ కాయి బాబు విద్యలు.

శ్రీ. రాజారావుకు చెందిన 6 మాసాల పసికందు నరసింహమూర్తి, 4 సంవత్సరాల రాంబాబు మరణించారు. వారిలో రాంబాబు తప్ప మిగిలిన వారు వెళ్ళారు.

ఆర్. టి సి జనరల్ మేనేజర్ శ్రీ ప్రభాకరరావు నేటి ఉదయం ఏలూరు చేరుకున్నారు.

మేడ్చెల్ వద్ద ప్రమాదంలో ఒకరి మృతి

హైదరాబాద్‌కు 24 కిలోమీటర్ల దూరంలో మేడ్చెల్‌వద్ద రోడ్డుపై నిలచి వున్న లారీని వెనుకవైపున ఆర్. టి. సి. బస్సు ఢీకొనగా ఒకవ్యక్తి మృతి చెందాడు. నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.

ఎక్స్‌ప్రెస్ యా

మృతులు కుటుంబాలకు శ్రీ ఆర్. ప్రభాకరరావు నేటి ఉదయం ఏలూరు చేరుకున్నారు.

ఏలూరుకు 8 మృత దేహాలు

ఎనిమిది మృత దేహాలను ఏలూరు తీసుకు

న్యాయవ్యవస్థలో కూడా అవినీతి

హాన్లీ, నవంబర్ 15

న్యాయవ్యవస్థలోకూడా అవినీతి చోటు చేసుకోవడమంటే బంగారం తుప్పు పట్టడం వంటిదని కర్నాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జి. కె. గోవిందభట్ అన్నారు.

భారతీయ న్యాయవ్యవస్థ అవినీతికి అతీతంగా ఎటువంటి లేదని ఆయన అన్నారు. న్యాయవ్యవస్థలో కనీసం 5 శాతం మేరకు అవినీతి వుంది. ఇంగ్లీషు న్యాయ వ్యవస్థలో యిలా అవినీతి లేదు. రెండు శతాబ్దాలకు పైగా వారు ఆ సాంప్రదాయాలను కొనసాగిస్తున్నారు. మన దేశ న్యాయవ్యవస్థకు కూడా అలాంటి ప్రతిష్ఠ చేకూర్చాలి అని ఆయన అన్నారు.

హరికిషోర్‌లో మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టుకు ప్రారంభోత్సవం చేస్తూ ఆయన ప్రసంగించారు.

కాంగ్రెస్ సావనీర్ల వ్యవహారంపై సి. బి. ఐ. దర్యాప్తు :

న్యాయశాఖ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 15

సావనీర్‌లకు ప్రకటనల పేరుతో పార్టీ నిధులు వసూలు ఏదైనా అక్రమ జరిగిందా? ప్రకటనల సేకరణకు ఎవరైనా మంత్రులు అధికారులు వత్తిడి చేశారా అన్న విషయమై సి. బి. ఐ. విచారణ జరుగుతున్నదని న్యాయ శాఖ కంపెనీ వ్యవహారాల మంత్రి శ్రీ శాంతి భూషణ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

దర్యాప్తు కొనసాగుతున్న దృష్ట్యా ఈ విషయంలో ఇంతకుమించి తాను చెప్పగలిగిందేమీ లేదని చెప్పారు.

శ్రీ ఎస్. ఎస్. మిశ్రా ప్రశ్నకు జవాబిస్తూ 1974 జనవరి 1 నుండి1977 మార్చి 31 మధ్యకాలంలో 910కంపెనీలు, 9 46 కోట్లు వ్యాపార ప్రకటనల రూపంలో రాజకీయ పార్టీలకు ఇచ్చాయని, అం దు లో, 9 40 కోట్లు కాంగ్రెసుకే ఇచ్చాయని శ్రీ శాంతిభూషణ్ చెప్పారు.

74 ప్రభుత్వ కంపెనీలకు కంపెనీ వ్యవహారాల శాఖ సంజాయిషీ నోటీసు ఇచ్చిందని, అవి రు 3.77 లక్షల ప్రకటనల రూపంలో ఇచ్చామని చెప్పారు.

మొత్తం 9వేల కంపెనీలకు సంజాయిషీ నోటీసులు జారీ చేయగా 7 500 కంపెనీల నుండి సమాధానాలు అందాయని ఆయన తెలిపారు.

సావనీర్‌లకు వ్యాపార ప్రకటనలు ఇవ్వడం కంపెనీ చట్టాన్ని ఉల్లంఘించినట్లు కాదని ఇటీవల కంపెనీల శాఖ వివరణ ఇచ్చిందా అని శ్రీ ఎల్. ఎల్. కపూర్ ప్రశ్నించగా, న్యాయశాస్త్రప్రకారం వున్న పరిస్థితి అంతేనని న్యాయశాఖ మంత్రి చెప్పారు. 1976 మార్చి 18 న న్యాయశాఖ ఈ వివరణ ఇచ్చిందన్నారు. సహేతుకమైన రేటుపై పదుద్దేశంతో వ్యాపార ప్రకటన లివ్వడం చట్టాన్ని ఉల్లంఘించినట్లుకాదేవని మంత్రి చెప్పారు.

పటిష్టమైన ప్రభుత్వరంగ పంపిణీకి పథకం సిద్ధం

రాజ్యసభలో శ్రీ ధారియా వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 15

పటిష్టమైన నిత్యావసరాల రంగ పంపిణీ వ్యవస్థను సంబంధించిన పథకం సిద్ధంగా వుందని త్వరలో దాన్ని పార్లమెంటు ముందుంచుతామని వాణిజ్య పౌర సరఫరాల మంత్రి శ్రీ మోహన్‌ధారియా నేడు రాజ్యసభలో తెలియ చేశారు.

ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన పై విషయాన్ని తెలియజేశారు. ప్రవేటు వాణిజ్య పేత్రల యిష్టాయిష్టాలపై ఆధారపడి వారికి మొత్తం సమాజం ప్రయోజనాలకి అనుగుణంగా మార్కెట్ ధోరణులు వుండే విధంగా చూడగలమని అన్నారు.

దేశంలోని అన్ని ప్రాంతాలలో ఆహార ధాన్యాల సమాన పంపిణీవల్ల ప్రభుత్వానికి విశ్వాసం వున్నంతవరకే నిమ్మం, గోధుమ మండలాలను రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు.

వ్యవసాయ, ఇంజనీరింగ్ వస్తువుల ధరల మధ్య సమానత్వం వుండేలా చూచే నిమిత్తమై నిమ్మం, ధాన్యం, పేడశనగ, ప్రాచుర్యగుగుడు పిత్తనాల కంటే వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలను పెంచిందని చెప్పారు.

భారతదేశం చాలా పెద్ద దేశమని, ప్రభుత్వరంగ పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయటానికి సంబంధించిన పథకాన్ని రూపొందించటంలో అనేక అంశాలను పరిశీలనకు తీసుకోవలసి వుందని ఆయన అన్నారు. ఏమైనప్పటికి ప్రస్తుతం ప్రభుత్వం పథకాన్ని సిద్ధంచేసి దీన్ని త్వరలో సభ ముందుంచుతామని అన్నారు.

గత సంవత్సరం అక్టోబరు నవంబరు మాసాలలో పోల్చినట్లయితే ఈ సంవత్సరము అదే నెలలో స్వేచ్ఛా మార్కెట్ పంచదార ధర అధికంగా వుందని చెప్పడం సరికాదని అన్నారు.

వాస్తవానికి గతసంవత్సరంలో పోల్చితే ఈ సంవత్సరం ధరలు తగ్గిందని చెప్పారు.

ధరల పెరుగుదల దోరణులను ప్రభుత్వం గమనిస్తూనే వుందని ప్రభుత్వం తీసుకున్న చర్యలవల్ల కొన్ని వస్తువుల ధరలు తగ్గాయని అన్నారు.

10 సంవత్సరాల విద్యార్థికి వాతలు

హాస్టల్ వార్డెన్ ఘాతుకం

కడప, నవంబరు 15

కడప జిల్లా ప్రొద్దుటూరులో కొన్ని కోజాలు స్కూలుకు, హాస్టలుకు గైడు హాజరైనందున, హాస్టల్ వార్డెన్ తనను చెట్టుకు కట్టి, ఇనుప రాడ్ కాల్చి వాతలు పెట్టాడని 10 సంవత్సరాల విద్యార్థి రిపోర్టు చేశాడు.

చిత్రహింసలకు గురయ్యాడిన ఆ విద్యార్థి ప్రొద్దుటూరులో విజయా విద్యోదయ స్కూలులో తమవుతూ, అమ్మమ్మలు నిర్వహిస్తున్న హాస్టలులోనే వుంటున్నాడు. విద్యార్థిని చికిత్సకై ఆసుపత్రిలో చేర్చారు. వార్డెన్ అదృశ్యమై పోయాడని నేడిక్కడ శ్రీ రామన్ పత్రికల వారికి చెప్పారు

ఆ పత్రికావాణ్ణియటకు రాకుండా రహస్యముగా అట్టిపెట్టగా అక్షరవాడు అందోళన చెయ్యగా యీ ఘటన బయటకు తెలిసింది.

ఇందిరాగాంధీ అనుచరులుగానే వుంటాం : రాజమల్లు, అంజయ్య ప్రకటన

తమకు మరికొందరు మంత్రుల తోడ్పాటు వున్నట్లు వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, నవంబరు 15

"ఏమైనా సరే శ్రీమతి ఇందిరా గాంధిని ఆంధ్రప్రదేశ్ పర్యటనకు ఆహ్వానిస్తాం. కాంగ్రెస్ చీలినా, చీలక పోయినా శ్రీమతి గాంధి అనుచరులుగా వుంటాం" అని ఇద్దరు క్యాబినెట్ మంత్రులు శ్రీ కె. రాజమల్లు, శ్రీ టి. అంజయ్య నేడిక్కడ ప్రకటించారు.

నవిశాలాంధ్రలో జరిగిన ఒక పత్రికా గోష్ఠిలో సైమంత్రులు యిద్దరూ పై విషయం ప్రకటించారు. వారొక సంయుక్త ప్రకటనను కూడా విడుదల చేశారు.

శ్రీమతి గాంధిని ఆహ్వానించే విషయంలో రాష్ట్ర కాంగ్రెస్ వైఖరిత్వాన్ని సంప్రదించారా : అని ప్రశ్నించగా "మేము రాష్ట్ర ప్రజలనే సంప్రదిస్తాము" అని శ్రీ రాజమల్లు జవాబిచ్చారు. మాతో సమాన అభిప్రాయాలు గల వారి నందరినీ సంప్రదిస్తాం అని కూడా అన్నారు.

శ్రీమతి గాంధి పర్యటన వాయిదా పడటంపై ప్రశ్నలడగా "కొంతమందిలో బెదిరింపులకు లొంగి అమె పర్యటనను రద్దు చేయాలని కొంతమంది ప్రకటించారు అని రాజమల్లు అన్నారు.

బెదిరింపులు ఎప్పుడూ వుంటాయి. వాటిని ఎదుర్కొంటాము. అని ఆయన అన్నారు. మా శాయశక్తులా కృషి చేసి ఆమెపర్యటనను జయప్రదం చేస్తాయి.

అనువైన సమయంలో రాష్ట్రంలో పర్యటించాల్సిందిగా "ఈ ప్రజల" తరపున ఆహ్వానిస్తామని ఆయన అన్నారు.

గతంలో కాంగ్రెస్‌లోని పెత్తందారీ విరంకుశ దోరణుల గురించి విలేకరులు ప్రస్తావించగా "గతాన్ని త్రవ్వదలచలేదని" శ్రీ రాజమల్లు అన్నారు.

చెన్నారెడ్డి విషయం ప్రస్తావించగా ఆయనను జనతాపార్టీలో కలిగాలని కొందరు ప్రయత్నిస్తున్నారని మాకు దానిని ఆమోదించబోమని శ్రీ అంజయ్య అన్నారు.

ఏమయినా ఆయన తోడ్పాటు తమకు లభించగలదన్న ఆశాభావాన్ని శ్రీ అంజయ్య వ్యక్తపరిచారు. ప్రస్తుత కాంగ్రెస్ మంత్రి వర్గంలో మరికొందరి తోడ్పాటు కూడా తమకు వుందని అయితే పేర్లు యివ్వడానికి వెల్లడించబోమని మంత్రు లిద్దరూ చెప్పారు.

పూర్తి వాస్తవాలను వెలుగులోకి తీసుకురాని శ్వేతపత్రం

లోక్‌సభలో శ్రీ చంద్రప్పన్ విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 15

ప్రదార సాధనాల దుర్వినియోగంపై శ్వేతపత్రం పూర్తి వాస్తవాలను వెల్లడించ లేదని, గతంనుండి ప్రస్తుత ప్రభుత్వం ఏమి గుణపాఠాలనేర్చుకోలేదని విన్న లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ సి. కె. చంద్రప్పన్ విమర్శించాడు.

ప్రభుత్వానికి దురిందని విషయాలను యిప్పటికి కూడా ప్రదార సాధనాలు "బ్లాకౌట్" చేస్తున్నాయని అత్యవసర పరిస్థితిలో ప్రదార సాధనాల దుర్వినియోగానికి సంబంధించిన శ్వేత పత్రంపై పునః ప్రారంభమైన చర్చలో పాల్గొంటూ శ్రీ చంద్రప్పన్ చెప్పారు.

సెప్టెంబరు 29 న పాట్నాలో జరిగిన హరిజనుల ప్రదర్శనలో అశ్రులాడినంది పాల్గొన్నా సమాచారంలోగాని, ఆకాశవాణిలోగాని దానిని గురించి ఒక్క వాక్యం కూడా వెలువడలేదు. యిదొక్కటే కాదు, అక్టోబర్ 2 వ తేదీన పెరుగుతున్న నిరుద్యోగానికి వ్యతిరేకంగా ఢిల్లీలో జరిగిన యువజన సభ విషయంలోకూడా యిలాగే జరిగింది అని ఆయన చెప్పాడు.

శ్వేత పత్రం నిండా "సెన్సర్‌షిప్" "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" గురించి వివరణలే గాని అత్యవసర పరిస్థితిలో కొన్ని దుర్యలను గట్టిగా ఎదుర్కొని నిలిచిన 'పేట్రియట్' గురించి ఎందుకు చెప్పలేదు? అని ఆయన ప్రశ్నించాడు.

డి. ఎ. వి. పి. యిప్పటికి కూడా వక్ర పాతంగానే వ్యవహరిస్తోంది. చిన్న పత్రికలను ముఖ్యంగా జాతీయ భావాలను వ్యక్తంచేసే పత్రికలను డి. ఎ. వి. పి. రెండవ తరగతి పత్రికలుగా చూస్తోంది అని శ్రీ చంద్రప్పన్ విమర్శించాడు.

శ్వేతపత్రంపై చర్చ విన్న అనంతరం పూర్తిగా ముగిసింది.

పార్లమెంట్ కార్యకలాపాల సెన్సార్‌పై విమర్శ

అత్యవసర పరిస్థితికాలంలో పార్లమెంట్ కార్యకలాపాలను సెన్సార్ చేయడం విన్న లోక్‌సభలో తీవ్రవిమర్శకు గురైంది. ఈ సెన్సార్ చేయడానికి కారకులైన వారిని శిక్షించాలని సభ్యులు డిమాండ్ చేశారు.

మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ, మాజీ సమాచారశాఖ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లాలను ప్రాసిక్యూట్ చెయ్యాలని డిమాండ్ చేస్తూ పార్లమెంట్ వాణిని తొక్కిపట్టడంకంటె పెద్దనేరం వుండబోదని జనతా సభ్యుడు డాక్టర్ మురళీ మనోహర్ జోషి అన్నాడు. సమాచార మంత్రిత్వశాఖను ఒక విమా విభాగంగా మార్చివేయడానికి గత ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆయన అన్నాడు.

ఆ రోజుల్లో శ్రీమతి ఇందిరా గాంధి జీవిత చర్రిత రాయాలని తలపెట్టడం జరిగిందని అందుకై వారణాసిలోని ఒక బంధువుకు డి. 4 వేలు చెల్లించాలని ఆరోపించాడు.

కార్యక్రమాలపై ఎక్కువ ఖర్చు పెట్టేందుకు వీలుగా ఆకాశవాణికి ఒక ప్రత్యేక బడ్జెట్ వుండాలని ఆయన సూచించాడు.

పత్రికా రంగంపై పెత్తనం చెలాయించాలని, తన ఆజ్ఞాయిషీలోకి తెచ్చుకోవాలన్న గత ప్రభుత్వ దుర్బేధాలను అన్నాడు. యం. కె సభ్యుడు శ్రీ అలాడి అరుణ ఎత్తిచూపారు.

ఆర్థిక వ్యవస్థకు నూతన దృక్పథం

ప్రణాళికాసంఘ ఉపాధ్యక్షులు డా॥ లర్దావాలా సూచన

న్యూఢిల్లీ, నవంబరు 15

ఆర్థిక వ్యవస్థను పునర్వ్యవస్థీకరించి గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగాన్ని తగ్గించేందుకు గ్రామీణ ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరచడానికి వీలుగా ఆర్థికవ్యవస్థను నూతన గ్రామీణ ఉపాధి దృక్పథాన్ని కల్పించడం అరవ ప్రణాళిక ప్రధాన లక్ష్యమని ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు డాక్టర్ డి. టి లకడావాలా తెలిపారు.

దీర్ఘకాల ప్రగతికి వ్యవస్థాగత సంస్కరణలకై అవసరమైన వ్యూహాత్మక పథకాన్ని రూపకల్పన ప్రణాళిక కార్యవేత్తల ముందున్న ప్రధాన కర్తవ్యమని ఆయన అన్నాడు.

విన్న ఇక్కడ జరిగిన రాష్ట్ర ఎకాన్మిక్ పేషన్ సంస్థల అధినేతల మహాసభను ప్రారంభిస్తూ డాక్టర్ లర్దావాలా పైవిధంగా చెప్పినట్లు ఒ. ఆకాశవాణి ప్రకటన తెలిపింది

వికేంద్రీకరణ పథకాలకు నూతన ప్రణాళిక అధిక ప్రాధాన్యతనిస్తుందని శ్రీ లర్దావాలా చెప్పాడు.

నిరంతర ప్రణాళికా విధానాన్ని అమలు పరిచడంతో ప్రతి సంవత్సరం ప్రగతిని సమీక్షించుకోవడం అవసరమని ఆయన అన్నారు.

తమిళనాడు తుపాన్‌వల్ల మృతుల సంఖ్య 205

మద్రాసు, నవంబర్ 15

తమిళనాడులో తుపాను బీభత్సం. అక్కడి వరదల్లో మృతుల సంఖ్య 205 కి పెరిగింది తుపాన్ ఆగ్రహానికి తీవ్రంగా గురైన నాగపట్నం ప్రాంతంలో మరణించిన వారి సంఖ్య 100 కి పైగా వుంది.

తుపాన్‌లో తెగిపోయిన కమ్యూనికేషన్స్ మెరుగుపడి, సాధారణ జీవనం పునరుద్ధరణ అవుతున్న కొలదీ మరణాల్లో అందడం పెరుగుతున్నదని అధికార వర్గాలు తెలిపాయి అని చెప్పారు.

నేటి ఉదయం 9 గంటల వరకు అందిన సమాచారం ప్రకారం మృతుల సంఖ్య ఇలా వుంది. తంజావూరు 125, తిరుచినాపల్లి 18, మదురై 58, పుదుకోట్టై 4 మంది మృతి చెందారు.

తిరిగి వాయుగుండం

బంగాళాఖాతంలో తిరిగి కొత్తగా వాయుగుండం ఏర్పడింది.

మద్రాసుకు ఆగ్నేయంగా 1100 కిలోమీటర్ల దూరంలో యీరోజు ఉదయం కేంద్రీకృతమైన వాయుగుండం మరింత తీవ్రమై తమిళనాడు, ఆంధ్ర దక్షిణ తీరం వైపు పయనించవచ్చును

నీలిమ్ల నెల్లూరు ప్రకాశం జిల్లాలు కడప జిల్లాలలో పాక్షికంగా వర్షాలు

సాహిత్య మాసోత్సవం

అక్టోబరు సోషలిస్టు విప్లవం 60 వ వార్షికోత్సవం సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి అదేశానుసారం నిర్వహించబడిన "సాహిత్య మాసోత్సవం" అక్టోబరు 15 నుండి నవంబరు 15 వరకు రాష్ట్రంలోని 85 కేంద్రాలలో ముగింపుకు వచ్చింది. ఈనాటివరకు వివిధ కేంద్రాలకు విడుదల చేయబడిన సాహిత్యం విలువ రు 2,95,850 లకు జిల్లాలవారీ వివరాలు ఈ దిగువ యిస్తున్నాం.

జిల్లా	విడుదల చేసిన సాహిత్యం
తూర్పుగోదావరి	48180-00
కృష్ణా	39200-00
ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య హైద్రాబాద్-1	33000-00
వరంగల్	30470-00
గుంటూరు	29770-00
ఖమ్మం	27450-00
పశ్చిమ గోదావరి	21690-00
విశాఖపట్నం	19780-00
ప్రకాశం	17060-00
నెల్లూరు	8000-00
చిత్తూరు	5740-00
శ్రీకాకుళం	5500-00
నల్గొండ	4500-00
అనంతపురం	2930-00
కడప	2500-00
మహబూబ్‌నగర్	2000-00
	రు. 2,95,850

గత మాసం రోజులుగా వివిధ కేంద్రాలలో ఎంతో ఉత్సాహభరితంగా, యిబ్బందులను సహితం అధిగమించి ఇంత పెద్ద ఎత్తున సాహిత్య వారోత్సవం నిర్వహించినందులకు నిర్వహించిన కేంద్ర బాధ్యులను, జిల్లా కమ్యూనిస్టుసమితులనాయకత్వాన్ని అభినందిస్తున్నాం.

కేంద్రాలు నిర్వహించిన బాధ్యులకు

విజ్ఞప్తి

మీకు లోగడనే తెలియపర్చిన నిబంధనలమేరకు మీరు దిగువ కర్తవ్యాలను తక్షణం పూర్తి చేయగోరుచున్నాం.

1. మీ కేంద్రంలో అమ్మగా మిగిలిన పుస్తకాలను జాగ్రత్తగా లిస్టులు వ్రాయించి, కట్టలు కట్టించి, మీరు సాహిత్యం తెచ్చుకున్న ఆఫీసుకు పంపించాలి.
2. మీరు ప్రదర్శన కొరకు చేసిన ఖర్చుల తాలూకు బిల్లులు, యితర వివరాలు మాకు అందించాలి.
3. కేంద్రం నిర్వహించిన బాధ్యులు తమకేంద్రం / కేంద్రాలలో ఏ రోజునుండి, ఏతేదీవరకుప్రదర్శన నిర్వహించింది, మొత్తం అమ్మకం వివరాలు, ఆఫీసు యిచ్చిన జమలు, యితర వివరాలతో సహా పూర్తి లెక్కలు యిచ్చి, అక్కౌంటు పరిష్కారం చేసుకోవాలి.
4. ఆ యా జిల్లా కార్యదర్శులకు కూడ వారిజిల్లాకు సంబంధించిన వివరాలు వేరుగా పంపుతున్నాం. పై కార్యక్రమాన్ని అందరూ పూర్తిచేసే లాగున కార్యదర్శులు ప్రత్యక్షశ్రద్ధ తీసుకోగోరుచున్నాం. విప్లవాభివందనాలతో

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

కనిగిరి తాలూకాలో శ్రీ యల్లమందారెడ్డి పర్యటన

అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ గుజ్జల యల్లమందారెడ్డి ఈనెల 17 నుండి 19 వరకు ప్రకాశం జిల్లా కనిగిరి తాలూకాలో పర్యటిస్తారు.

17వ తేదీ ఉదయం 10 గంటలకు ఏపనూరివల్లె జనరల్‌బాడీ సమావేశం, రాత్రి 10 గంటలకు జరిగే బహిరంగసభ, 18వ తేదీ ఉదయం 10 గంటలకు పెదజర్ల పాడు జనరల్‌బాడీ సమావేశం, రాత్రికి బహిరంగ సభ 19వ తేదీ నేరేడువల్లి జనరల్‌బాడీ, బహిరంగ సభలలో ఆయన ప్రసంగిస్తారు.

సముద్రంపాలై పోతున్న నీరు

న్యూఢిల్లీ, నవంబరు 14

భారతదేశంలోని నదుల్లో సంవత్సరానికి 1,850,000మిలియన్ ఘనపు మీటర్ల నీరు ప్రవహిస్తున్నదని అంచనా వేయబడింది.

ఇందులో 1 480 000 మిలియన్ల ఘనపు మీటర్ల నీరు సముద్రంలోకి పోతున్నదని కూడా అంచనా వేశారు.

ఈ విషయాన్ని వెలుగులోకి సభలో శ్రీ ఫణి భూషణ్ మజుందార్ ప్రశ్నకు వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ భానూప్రతాప్‌స

విశాలాంధ్ర

1977 నవంబరు 16 బుధవారం

భూసంస్కరణలకు తిలోదకాలు

కేంద్రంలోనూ, కొన్ని రాష్ట్రాలలోనూ అధికారం లోకొచ్చిన జనతా పార్టీ పైకి ఎన్ని చెప్పినా భూసంస్కరణలకు తిలోదకాలు యిచ్చినట్లే కనపడుతున్నది. ప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, కేంద్ర హోంమంత్రి శ్రీ చరణ్ సింగ్, కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ బర్నాలాతో ప్రారంభించి క్రిందివరకు పాలక పార్టీకి చెందినవారి పాట, పల్లవి ఒకే విధంగా వుంటున్నాయి భూగరిష్ఠ పరిమితిని పెంచాలనీ, పని చేసే ప్రతి కుటుంబానికీ 27.5 ఎకరాల భూమి వుండాలని మొరార్జీదేశాయ్, చరణ్ సింగ్‌లు అంటే మిగులు భూమి భూవసతి లేని పేదలకు పోవాల్సిన అవసరం ఏమీలేదనీ, దానిని సన్నకారు రైతులకు పంచి ఆర్థికంగా వెనుకబాటున్న కమతాలను రూపొందించాలని బర్మాలా అంటున్నాడు ఇక జనతా పార్టీ అధికారంలోవున్న రాష్ట్ర ప్రభుత్వాల "తిరగతోడు తిరోగమన చర్యలు చివరకు తిలోదకాలిచ్చే చర్యలకు సూచనలకు అంతులేకుండా వున్నది. గుజరాత్ ప్రభుత్వం భూపరిమితి చట్టాలను పునఃపరిశీలించి సూచనలివ్వడానికిపకంగా ఒక కమిటీనే నియమించింది. పంజాబ్‌లోని అకాలీ జనతా ప్రభుత్వం యింకొక్క అడుగు ముందుకువేసి రాష్ట్రంలో భూసంస్కరణల చట్టాల అమలు "తాత్కాలికంగా" నిలుపుదల చేయించింది హరియానా ప్రభుత్వంకూడా తన యిరుగు పొరుగు రాష్ట్రమైన పంజాబ్ ఆదర్శాన్నే పాటిస్తున్నది ఇకపోతే భూస్వామ్య వర్గాలకు బలమైన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం భూగరిష్ఠ పరిమితి చట్టాలను సవరించి, పరిమితులను పెంచాలని విజ్ఞప్తుల మీద విజ్ఞప్తులు చేస్తున్నది. జనతా పార్టీ అధికారంలో వున్న యితర రాష్ట్రాల్లోకూడా యిదే పరిస్థితి వున్నది.

ఇక కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్న మన రాష్ట్రంతోసహా కొన్ని రాష్ట్రాల పరిస్థితి యింతకంటే ఏమంత భిన్నంగా లేదు. ఈ రాష్ట్రాలలో సైతం అనేక సాకులతో, వత్తిళ్ళతో ప్రస్తుతంవున్న చట్టాలను నీళ్ళుకార్చడానికి, తూట్లు పొడవడానికి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొన్నిచోట్ల భూస్వామ్యవర్గాలు తమ పట్టు గడుపుకొంటున్నాయి గరిష్ఠ పరిమితిని పెంచడం, సప్తపరిహారం హెచ్చించడం తదితర రూపాలలో అనేక రాయితీలు కల్పించబడుతున్నాయి ఇటీవల జరిగిన కేంద్ర భూసంస్కరణల కమిటీ సమావేశంలో యిచ్చిన లెఖ్ఖల ప్రకారం 53.19 లక్షల ఎకరాలు మిగులుతేలుతుందని అనుకొన్నారట అందులో 40 44 లక్షల ఎకరాలు మిగులుగా ప్రకటించబడిందట, మిగిలిపోతే 13 లక్షల ఎకరాలు పంపిణీ చేయబడిందట అయితే యిక్కడ పంపిణీ చేయబడిన దానిని తిరిగి భూస్వాములు ఎంత తిరిగి ఆక్రమించుకున్నారో లెక్కలు యిచ్చినట్లయితే నివేదిక "సంపూర్ణ"మై వుండేది. ఒక్క కేరళ మినహా ఏ రాష్ట్రంలోనూ సమగ్రమైన భూసంస్కరణల చట్టం అమలుపరచబడలేదు. దానికి 30 సంవత్సరాలుగా చాలనలో వున్న కాంగ్రెస్ పార్టీదే ప్రధాన వైఫల్యం కాగా యీనాడు దేశాన్ని దాదాపు పరిపాలిస్తున్న జనతాపార్టీకూడా కాంగ్రెస్‌ను తలదన్ని నట్లుగా వ్యవహరిస్తున్నది

జనతాపార్టీ అధికారంలోనికి వచ్చీ రావడంతోనే భూస్వామ్య వర్గాల దౌర్జన్యాలు, దాడులు పెచ్చరిల్లాయి, కౌలుదార్లను బేదఖల్ చేయించడం, వారిపై దొమ్మీలుజరిపించడం పంపిణీ జరిగిన కుంటా సెంటును తిరిగి తమ భూఖండాలలో కలుపుకొనడం వగైరా నిత్యం జరుగుతున్నాయి ఏకొంచమైనా కలిగిన ఫలితాలు వమ్ముచేయబడే ప్రమాదకర పరిస్థితి యీనాడున్నది అందువల్ల యిన్నాళ్ళుగా ప్రగతిశీల ప్రజాతంత్ర పార్టీలు, శక్తులు ఏ సమగ్ర సంస్కరణలనుకోరి, ఉద్యమించి కొంత సాధించాయోవాటికి జనతాపార్టీ తిలోదకాలు యిస్తుంటే, వాటిని తిరగదోడుతుంటే నిమ్మకు నీరెత్తినట్లుగా వుంటాయని పాలకవర్గం అనుకుంటే అది పొరపాటే కాగలదు ఏమైనా జనతాపార్టీ కేంద్ర కార్యవర్గం ఆమోదించిన ఆర్థిక ప్రకటనలో భూసంస్కరణలు మూడు సంవత్సరాలకాలంలో అమలుపరచాలని పేర్కొన్నారు. భూ సంస్కరణలపట్ల ఆ పార్టీ వైఖరికి యీ ప్రకటన గీటురాయిగా వుండగలదేమో ?

జనతాపార్టీ ఆర్థిక విధాన ప్రకటన

విదేశీ పెట్టుబడికి ఆహ్వానం; స్వదేశీ పెట్టుబడికి యథావిధి లాభాలు; భూస్వాములకు అందలాలు !

జనతాపార్టీ కార్యవర్గం రూపొందించిన ఆర్థికవిధాన ప్రకటన వెలువడింది ఇందులోని ప్రధానాంశాలు చూస్తే ఉత్పత్తి సాధనాల వికేంద్రీకరణ మొదలైన పెద్ద పెద్ద మాటలు పల్లింపబడినప్పటికీ అవరణలో అభివికేంద్రీకరణకుగాని, నేటి గుత్తపెట్టుబడి దారీ భూస్వామ్య విధానాలను అరికట్టడానికి గాని సంపద కేంద్రీకరణ, ఆర్థిక అసమానత్వాలను తొలగించడానికి గాని వ్యవస్థాగతమైన ఎట్టి నిర్దిష్ట చూడ్పులు ఇందులో కూచించబడలేదు

అయ్యవారు ఎక్కువ ప్రాధాన్యత యిచ్చే పేరుతో ప్రభుత్వరంగంలో, భారీకర్మాగారాల నిర్మాణాన్ని వెనక్కు పెట్టడానికి, వ్యవసాయ రంగంలో అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చే పేరుతో భూసంస్కరణలను భూమిసంకోచాన్ని బుజబుజాలు చేయడానికి విదేశీ పెట్టుబడినకు వెనుకబాటు పైకి పేరుతో బహుళజాతి సంస్థలకు కనాటాలు తెరవడానికి జనతాపార్టీ ఆర్థిక విధాన ప్రకటన అవకాశం కల్పించ దలచినట్లు స్పష్టమవుతుంది. గుత్త పెట్టుబడి దారీ వర్గాల లాభాలకు పరిమితులు విధించే విషయమై ఎట్టి నిర్ణయమూ జరగలేదు. గ్రామీణ ధనిక వర్గాలకు రాయితీలు మాత్రం పెంచుగా ఉన్నాయి.

మూడు ముసాయిదాలు

ఆర్థిక విధాన ప్రకటన ముందు జనతా పార్టీ కార్యవర్గం చర్చకు వచ్చిన మూడు ముసాయిదా దస్కుమెంట్లు అందులోని అంశాలు బాటపై జరిగిన తర్జన భర్జనలు చూస్తే ఈ విధాన ప్రకటన లోగుట్టు అర్థమవుతుంది.

మొదటి ముసాయిదా జనతా కార్యవర్గం శ్రీ మధులిమాయే అధ్యక్షతన నియమించిన ప్రత్యేక ఉపసంఘం తయారు చేసింది. రెండవది హోంమంత్రి శ్రీ చరణ్ సింగ్ ప్రత్యేకంగా తయారు చేసింది. మూడవది శ్రీ న్యాయమందిన మిశ్రా రూపొందించింది. అనేక విషయాల్లో కార్యవర్గ ఉపసంఘంతో విభేదించే విధంగా శ్రీ చరణ్ సింగ్ ముసాయిదా ఉంది. శ్రీ న్యాయమందిన్ మిశ్రా తయారు చేసిన ముసాయిదా జనతాపార్టీ పార్లమెంటరీ విభాగం అభిప్రాయాలను ప్రతిబింబింపజేస్తుందని చెబుతున్నప్పటికీ

ఈ మూడు ముసాయిదాలను పరిశీలించిన తరువాత శ్రీ చరణ్ సింగ్ ముసాయిదాలోని ఉపోద్ఘాతాన్ని కొన్ని మార్పులతో అర్థిక విధాన ప్రకటన ఉపోద్ఘాతంగా ఆమోదించడానికి నిర్ణయించారు.

తర్వ ప్రభుత్వం పెట్టిన ఆంక్షలమీద కేంద్రీకృతమయింది. అవి (1) ప్రభుత్వ రంగంపట్ల ఎటువంటి విధానం అవలంబించాలి (2) విదేశీ పెట్టుబడిపట్ల, బహుళజాతి సంస్థలపట్ల ఎట్టి విధానం అవలంబించాలి (3) లక్ష్యం నిర్ణయాలకు, పెద్ద పరిశ్రమలకు యివ్వవలసిన స్థానాలు ఏమిటి (4) వ్యవసాయ విధానం ఎలా ఉండాలి.

ప్రభుత్వ రంగాన్ని తగ్గించి వేయాలని ప్రభుత్వ రంగంలో ఉన్న ఉక్కు ఫ్యాక్టరీలను ప్రైవేటు రంగానికి యిచ్చివేయాలని ఒక వాదం ముందుకు వచ్చింది, అయితే భారీ పరిశ్రమలను యథాతథంగా ప్రభుత్వ రంగంలోనే నెలకొల్పాలని రెండవ వాదన జరిగింది.

అయితే ఈ సమస్యను తరవన్నే నిశితంగా ప్రక్కనుపెట్టి విదంగాను లఘు పరిశ్రమలకు భారీ పరిశ్రమలకు యివ్వవలసిన స్థానం గురించిన చర్చ ప్రధానంగా జరిగింది.

భూ సంస్కరణలు

భూ సంస్కరణల అమలుకు మరో కీలకమైన అడుగు పడినట్లయితే అనేక రాజకీయ ప్రమాదాలు ఎర్పడగలవని మరొక వర్గం వాదించింది. చివరకు ఈ విషయంలో "వేసులుబాటు" "పద్ధతులు" దొరుకుతే కార్యవర్గం ఆమోదించింది ఇటీవల ఎన్నికలలో భారతదేశంలో "ప్రజాస్వామ్య పునరుద్ధరణ" జరిగినది ప్రపంచంలో పెదగా నామరూపాలు పోగొట్టిన దృష్ట్యా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్ణయించారట. అందుచే విదేశీ బహుళజాతి కంపెనీలకు, విదేశీ సాంకేతిక పరిజ్ఞానానికి, ఎగుమతి ప్రోత్సాహక రంగాలలో ప్రవేశం కల్పించాలని కార్యవర్గం నిర్ణయించింది,

భూ సంస్కరణలు

భూ సంస్కరణల అమలుకు మరో కీలకమైన అడుగు పడినట్లయితే అనేక రాజకీయ ప్రమాదాలు ఎర్పడగలవని మరొక వర్గం వాదించింది. చివరకు ఈ విషయంలో "వేసులుబాటు" "పద్ధతులు" దొరుకుతే కార్యవర్గం ఆమోదించింది ఇటీవల ఎన్నికలలో భారతదేశంలో "ప్రజాస్వామ్య పునరుద్ధరణ" జరిగినది ప్రపంచంలో పెదగా నామరూపాలు పోగొట్టిన దృష్ట్యా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్ణయించారట. అందుచే విదేశీ బహుళజాతి కంపెనీలకు, విదేశీ సాంకేతిక పరిజ్ఞానానికి, ఎగుమతి ప్రోత్సాహక రంగాలలో ప్రవేశం కల్పించాలని కార్యవర్గం నిర్ణయించింది,

భూ సంస్కరణలు

భూ సంస్కరణల అమలుకు మరో మెట్టు సంవత్సరాలలో గరిష్ఠ పరిమితి చట్టాలను పునఃపరిశీలించి సూచనలివ్వడానికి ఒక కమిటీనే నియమించింది. పంజాబ్‌లోని అకాలీ జనతా ప్రభుత్వం యింకొక్క అడుగు ముందుకువేసి రాష్ట్రంలో భూసంస్కరణల చట్టాల అమలు "తాత్కాలికంగా" నిలుపుదల చేయించింది హరియానా ప్రభుత్వంకూడా తన యిరుగు పొరుగు రాష్ట్రమైన పంజాబ్ ఆదర్శాన్నే పాటిస్తున్నది ఇకపోతే భూస్వామ్య వర్గాలకు బలమైన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం భూగరిష్ఠ పరిమితి చట్టాలను సవరించి, పరిమితులను పెంచాలని విజ్ఞప్తుల మీద విజ్ఞప్తులు చేస్తున్నది. జనతా పార్టీ అధికారంలో వున్న యితర రాష్ట్రాల్లోకూడా యిదే పరిస్థితి వున్నది.

ఇక కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్న మన రాష్ట్రంతోసహా కొన్ని రాష్ట్రాల పరిస్థితి యింతకంటే ఏమంత భిన్నంగా లేదు. ఈ రాష్ట్రాలలో సైతం అనేక సాకులతో, వత్తిళ్ళతో ప్రస్తుతంవున్న చట్టాలను నీళ్ళుకార్చడానికి, తూట్లు పొడవడానికి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొన్నిచోట్ల భూస్వామ్యవర్గాలు తమ పట్టు గడుపుకొంటున్నాయి గరిష్ఠ పరిమితిని పెంచడం, సప్తపరిహారం హెచ్చించడం తదితర రూపాలలో అనేక రాయితీలు కల్పించబడుతున్నాయి ఇటీవల జరిగిన కేంద్ర భూసంస్కరణల కమిటీ సమావేశంలో యిచ్చిన లెఖ్ఖల ప్రకారం 53.19 లక్షల ఎకరాలు మిగులుతేలుతుందని అనుకొన్నారట అందులో 40 44 లక్షల ఎకరాలు మిగులుగా ప్రకటించబడిందట, మిగిలిపోతే 13 లక్షల ఎకరాలు పంపిణీ చేయబడిందట అయితే యిక్కడ పంపిణీ చేయబడిన దానిని తిరిగి భూస్వాములు ఎంత తిరిగి ఆక్రమించుకున్నారో లెక్కలు యిచ్చినట్లయితే నివేదిక "సంపూర్ణ"మై వుండేది. ఒక్క కేరళ మినహా ఏ రాష్ట్రంలోనూ సమగ్రమైన భూసంస్కరణల చట్టం అమలుపరచబడలేదు. దానికి 30 సంవత్సరాలుగా చాలనలో వున్న కాంగ్రెస్ పార్టీదే ప్రధాన వైఫల్యం కాగా యీనాడు దేశాన్ని దాదాపు పరిపాలిస్తున్న జనతాపార్టీకూడా కాంగ్రెస్‌ను తలదన్ని నట్లుగా వ్యవహరిస్తున్నది

జనతాపార్టీ అధికారంలోనికి వచ్చీ రావడంతోనే భూస్వామ్య వర్గాల దౌర్జన్యాలు, దాడులు పెచ్చరిల్లాయి, కౌలుదార్లను బేదఖల్ చేయించడం, వారిపై దొమ్మీలుజరిపించడం పంపిణీ జరిగిన కుంటా సెంటును తిరిగి తమ భూఖండాలలో కలుపుకొనడం వగైరా నిత్యం జరుగుతున్నాయి ఏకొంచమైనా కలిగిన ఫలితాలు వమ్ముచేయబడే ప్రమాదకర పరిస్థితి యీనాడున్నది అందువల్ల యిన్నాళ్ళుగా ప్రగతిశీల ప్రజాతంత్ర పార్టీలు, శక్తులు ఏ సమగ్ర సంస్కరణలనుకోరి, ఉద్యమించి కొంత సాధించాయోవాటికి జనతాపార్టీ తిలోదకాలు యిస్తుంటే, వాటిని తిరగదోడుతుంటే నిమ్మకు నీరెత్తినట్లుగా వుంటాయని పాలకవర్గం అనుకుంటే అది పొరపాటే కాగలదు ఏమైనా జనతాపార్టీ కేంద్ర కార్యవర్గం ఆమోదించిన ఆర్థిక ప్రకటనలో భూసంస్కరణలు మూడు సంవత్సరాలకాలంలో అమలుపరచాలని పేర్కొన్నారు. భూ సంస్కరణలపట్ల ఆ పార్టీ వైఖరికి యీ ప్రకటన గీటురాయిగా వుండగలదేమో ?

ఢిల్లీలో వేలాది దళిత్ పాంథర్ల అరెస్టు

న్యూఢిల్లీ, నవంబరు 14

దళితవర్గాలపై దాడులకి వ్యతిరేకంగా డిమాండ్ చేస్తూ ప్రదర్శన జరిపిన అనేక వందలమంది దళిత్ పాంథర్ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు

హోం మంత్రి శ్రీ చరణ్‌సింగ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న వీరిని పార్లమెంట్ హౌస్‌కు ఎదురుగా వి రవిమార్గ్‌వద్ద అరెస్టు చేశారు. దేశం నలుమూలలనుండి యీ వాలెంటీర్లు వచ్చారు.

పోలీసు అధికారి సమాచారం ప్రకారం రెండువేలమందికాలంటీర్లుఅరెస్టుఅయ్యారు.

అంటరానివర్గాల వారిపై జరిగే అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న వారిని పోలీసులు తెలియచేశారు.

సమాజంలో వివిధ తరగతుల మధ్య చోటు లేదు.

త్రిపుర ఎన్నికలలో కాంగ్రెస్ ఏ పార్టీతో సహా పొత్తు పెట్టుకోదు

మన్‌సూర్ అలీ వెల్లడి

అగర్తలా, నవంబరు 15

త్రిపుర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏ పార్టీతోసహా పొత్తు పెట్టుకోదనికాంగ్రెస్ప్రతిపక్ష నాయకులు శ్రీ మన్‌సూర్ అలీ తెలియచేశారు.

వచ్చే ఎన్నికలలో రాష్ట్రంలోని మొత్తం 60 సీట్లకు కాంగ్రెస్ పోటీ చేస్తుందని ఆయన సమాచార విలేకరికి తెలియచేశారు

ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ త్రిపుర కాంగ్రెస్‌లో ఒక మత గ్రూపు అంటూ అలీ, గ్రూపు అంటూ ఏమీలేదని తెలియచేశారు.

లోక్‌పాల్ బిల్లుపై నివేదికకు వ్యవధి పొడిగింపు

న్యూఢిల్లీ, నవంబరు 15

లోక్‌పాల్ బిల్లుపై సంయుక్త కమిటి నివేదిక సమర్పించడానికిగాను ఫిబ్రవరి సమావేశం (1978) మొదటిరోజు వరకు వ్యవధి పొడిగింపుకై శ్రీ శంకర్‌శేఠ్ సభ్యుల్ ప్రతిపాదించిన తీర్మానాన్ని లోక్‌సభ నిన్న ఆమోదించింది.

19/7 డిసెంబరు 1 వరకు మాత్రమే అ వ్యవధి పొడిగించాలని శ్రీ ఎ. కె. దేవ్ ఇండి. ప్రతిపాదించిన సవరణ వీగి పోయింది.

భారత రాయబారి నివాసగృహంపై బాంబు దాడి

కోపెన్ హాగన్‌లో

కోపెన్ హాగన్, నవంబరు 15

కోపెన్ హాగన్‌లో భారత రాయబారి గోపాల్ గుడుపాడి వెంపూర్ నివాసగృహంపై గత బాంబు దాడి జరిగినట్లు దృష్ట్యా, కోపెన్ హాగన్‌లోని భారత రాయబార కార్యాలయం, తదితర ఆసియనులకు ప్రత్యేక రక్షణ ఏర్పాట్లు చేయబడ్డాయి. అయితే ఆ బాంబు దాడి విషయమైందని నేడు పోలీసులు తెలియజేశారు.

సమర్పన్ నెదర్లాండ్స్‌లో ఒకనివాసగృహం కిటికీ పైకి మండలు మండే బాంబు ఎసరే విషయమేనని అంటూ అది గురితప్పి క్రింద పడిపోయి నందున ఎట్టి నష్టం సంభవించ లేదు.

ఆ బాంబు కోటలో ప్రేలని బాంబుఒకటి కనబడిందని పోలీసులు చెప్పారు.

అయితే యింత వరకు ఆ బాంబు వేసిన వారి సమాచారం కాని, వారి ఉద్దేశాలగాని పోలీసులకు తెలియలేదు, కాని వారికి ఉద్దేశాలతోనే ఆ బాంబు విసిరి వుంటారని అనుమానిస్తున్నారు.

అస్ట్రేలియా, తదితర దేశాలలో భారత రాయబార కార్యాలయాలపై యిదే విధమైన దాడులు జరిగిన దృష్ట్యా, దాని సమాచారం తెలుసుకోవడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

భారత రాయబార కార్యాలయం, రాయబారి నివాస గృహం, ఆకాశవాణి కార్యాలయం, తదితర భారతీయ కంపెనీలపట్ల పోలీసు గస్తీ హెచ్చించవలసిందిగా ప్రభుత్వం ఆదేశాలు యిచ్చింది.

తుఫాన్‌బాధిత ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలకు కేంద్ర సాయం

తమిళనాడు కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

మద్రాసు, నవంబరు 1

తమిళనాడులో తుఫాను వాతావరణ సహాయ కార్యక్రమాలకుగాను గణనీయంగా కేంద్ర సహాయం అందించి చూడవలసిందిగా తమిళనాడు కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

సహాయ కార్యక్రమాలు సత్వరం చేయడానికి జిల్లా స్థాయిలోని అన్ని రాజకీయ పార్టీలు, యితర సంస్థల సహకారం తీసుకోవలసిందిగా పార్టీ సహాయ కార్యదర్శి శ్రీ పి. మాణిక్యం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి సూచించారు.

యాంత్రిక బోటు మునిగి అరుగురు గల్లంతు

తైవాన్‌నుండి బొంబాయికి చేపలతీసుకు వెళుతున్న ఒక యాంత్రిక బోటు క్విలాండి కోస్తావద్ద తుఫానులో చిక్కుకుని మునిగి పోయినట్లు తన్నూర్ అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

తైవాన్‌కోసహా ఏడుగురు సిబ్బంది సభ్యులు తీవ్రగాయాలతో బయట పడ్డారు. మరో ఆరుగురు తప్పిపోయినట్లు తెలుస్తున్నది.

యాంత్రిక బోట్లు తిరిగిరాని స్థితి

వెల్లింగ్టన్‌నుండి మొన్న మరుదర్శంలో చేపలుపట్టడానికి వెళ్ళిన కొన్ని యాంత్రిక బోట్లు, కొన్ని నాటు పడవలు యింతవరకు తిరిగి రాలేదని అధికారవర్గాలు తెలిపాయి.

తప్పిపోయిన 9 యాంత్రిక బోటు 20 నాటు పడవలలో కొన్ని మాత్రమే నేటి సాయంత్రం తిరిగి వచ్చాయని రేవు అధికారుల సమాచారం తెలిపారు

వరదలవల్ల పాల్ఘాట్ జిల్లాలో రు. 50 లక్షలు నష్టం

పాల్ఘాట్ జిల్లాలో వరదవల్ల దాదాపు 50 లక్షల నష్టం సంభవించినట్లు ప్రకటించబడింది

మదురై జిల్లాలో భారీవర్షాలు

మదురై జిల్లాలో గత శుక్రవారం రాత్రి నుండి కురుస్తున్న భారీవర్షాలవల్ల అస్తవ్యస్త పరిస్థితి సంభవించింది పొగాకు తోటలు స్వలంపించి పోయినట్లు జిల్లా సర్వేక్షణ కార్యాలయానికి అందిన సమాచారం తెలుపుతోంది

గత కొద్ది రోజులుగా మైగాయనది పొంగిపొర్లుతోంది. వరదనీటికి, యితర సంబంధిత భారీ నష్టాలు సంభవించినట్లు జిల్లాలోని కొన్ని ప్రాంతాలనుండి అందిన వార్తలు తెలుపుతున్నాయి.

తంజావూరు, తిరుచునాపల్లి జిల్లాల్లో వరద బాధితులకు పునరావాసం

తంజావూరు, తిరుచునాపల్లి జిల్లాల్లో తుఫాను, వరదబాధితులకు పునరావాసం కల్పించడానికిగాను తమిళనాడు ప్రభుత్వం సమ్మిళితంగా సహాయ కార్యక్రమాలను ప్రారంభించింది.

తుఫానువల్ల కొన్ని కోట్ల రూపాయల నష్టం సంభవించివుండవచ్చునని తుఫానుకు గురైన ప్రాంతాలను సందర్శించి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ యం. జి. రామచంద్రన్ పత్రికలవారికి తెలిపారు.

గోడకూలి ఇద్దరు మృతి

కీదమంగళంలో గోడకూలిన పరిణామంగా ఇద్దరు మరణించినట్లు సమాచారం అందినదని శ్రీ రామచంద్రన్ తెలిపారు.

20 వేలమంది నిర్వాసితులు

తిరుచునాపల్లిలోని 14 ప్రాంతాలు నీట మునిగి పోయాయని దాదాపు 20వేల మంది నిర్వాసితులయ్యారని ఆయన పేర్కొన్నారు.

హర్యానాపోలీసులపై బన్సీలాల్ ఫిర్యాదు

న్యూఢిల్లీ, నవంబరు 15

హర్యానా పోలీసులు తన యింటిపై రాత్రి, పగలనక విహా వేసి వుంచుతున్నారని కేంద్ర మాజీ రక్షణ మంత్రి శ్రీ బన్సీలాల్ నిన్న ఆరోపించారు.

విషంబర్‌దాస్ మార్గ్‌లోని తన యింటి లోకి హర్యానాపోలీసులుతమిందిన ఒకవ్యక్తి చొరబడినవ్యక్తిని తనకుమారుడు శ్రీ సురేందర్‌సింగ్ గుర్తించారని శ్రీ బన్సీలాల్ తెలిపారు. ఈ వ్యక్తి హర్యానా పోలీసులకు చెందిన సి. ఐ. డి. అధికారి అని గుర్తించినట్లు చెప్పారు. డిప్యూటీ హోం మంత్రి శ్రీ దేవీలాల్ మాండల్ యింటివద్ద కాపలాకు నియమించిన పోలీసులు యీ అధికారి పారిపోకుండా సహాయ పడ్డారని అన్నారు.

ఈ పరిణామాలపై ఫిర్యాదు చేసేందుకు ఢిల్లీ పండార్ పోలీసు దళాన్ని శ్రీ బన్సీలాల్ సిబిరాలు. విలేకరులు ఆయనింటికి వెళ్ళినపుడు శ్రీ బన్సీలాల్ ఫిర్యాదు చేస్తున్నారు.

ముఖ్యమైన డాక్యుమెంట్లను చోరీ చేయడంకోసం తనకు వ్యతిరేకంగా కొన్ని సాక్ష్యాలను సృష్టించేందుకు హర్యానా పోలీసులు ప్రయత్నిస్తున్నారని శ్రీ బన్సీలాల్ అన్నారు. 'తన పోలీసులు నా ఇంటిలో నా దొంగదాటుగా జొరబాటు, యితర ఏదైన వస్తువులను పెట్టి ఆ తర్వాత వాటిని కనుగొన్నట్లు ప్రకటించవచ్చును.' అని ఆయనన్నారు.

ఆంధ్రప్రదేశ్ గిరిజన హాండ్‌లూమ్ సివర్స్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్ తీస్తున్న రాష్ట్రగవర్నర్ శ్రీమతి కాదంబరి, రాష్ట్ర జాతీయ, చేనేత శాఖామంత్రి శ్రీ కె. వి. కేశవులును కూడా చిత్రంలో చూడవచ్చు.

శోధనలు

ఇంటర్ హిందీ పాఠ్యప్రణాళిక

హైదరాబాదు

1977 79 వ సంవత్సరమునకు పబ్లిక్ పరీక్షకు నిర్ణయించబడిన ఇంటర్ మీడియేట్ హిందీ (థర్డ్ లాంగ్వేజ్) పాఠ్యప్రణాళిక మిక్స్‌డ్ భాషతో కూడి యున్నది. 2 గద్యపాఠములు, 2 ఉపపాఠములు, 1 పద్యపాఠము మొత్తము 5 పాఠ్యగ్రంథములు గలవు. ఇవి గాక సరళ హిందీ వ్యాకరణ 1 2 3 భాగములు మొత్తం 3 పుస్తకములు గలవు. మాతృభాషయైన తెలుగు మాధ్యమానికి ఒక గద్యపాఠము ఒక పద్యపాఠము రెండు ఉపపాఠములు మొత్తము నాలుగు పాఠ్యగ్రంథములు మాత్రమే కలవు. ఉర్దూ మాధ్యమానికి గద్య, పద్యములకు గాను ఒక పాఠ్యగ్రంథము, రెండు ఉపపాఠములు మొత్తము 3 పుస్తకములు మాత్రమే కలవు

1976,78వ సంవత్సరమునకుగాను నిర్ణయించిన "హిందీ కావ్య పరిచయ" అను కవితాసంగ్రహమునందు అడుగుపు ప్రాచీన కవులను, వారి 12 కవితలను 12 మంది ఆధునిక కవులను, వారి 20 కవితలను మొత్తం 18 మంది కవులను, వారి 32 కవితలను యిచ్చి మిగిలిన వారిని తొలగించి యున్నారు. కాని 1977.79వ సంవత్సరమునకుగాను నిర్ణయించిన "హిందీ కావ్య పరిచయ" అను కవితా సంగ్రహమునందు 10 మంది ప్రాచీన కవులు, వారి 16 కవితలను 20 మంది ఆధునిక కవులు, వారి 32 కవితలను మొత్తం 30 మంది కవులు, వారి 48 కవితలను యిచ్చి యున్నారు. అనగా 1976.78 వ సంవత్సరమున కంటె 1977.79 వ సంవత్సరపు పాఠ్యప్రణాళికయందు 12 మంది కవులను 16 కవితలను అధికముగా యిచ్చియున్నారు. ఇందులకన పేజీల సంఖ్యకూడా 45 పేజీలకు పెరిగినది.

10 వ తరగతియందు 4 ప్రాచీన కవితలు, 6 ఆధునిక కవితలు చదివి ఇంటర్ మీడియట్‌లో హిందీ తీసికొన్న విద్యార్థులకు పైన చెప్పబడిన పాఠ్యప్రణాళిక మంచి భారమైనదనే గమనించగలము.

కాబట్టి 1977.79 వ సంవత్సరమునకు పెంచబడిన 12 మంది కవుల 16 కవితలనే గాక గద్యమును కూడా కొంతభాగం తగ్గించవలసియున్నది. తెలుగుసబ్జెక్టులవలె ఒక గద్య పాఠకముమాత్రమేకాదాలను. లేదా రెండుగద్య పాఠకము అందును కొన్ని పాఠములను తగ్గించుట మంచిది. అట్లాగే వ్యాకరణ, వ్యాసరచన మరియూ అనువాదమునకుగాను నిర్ణయించిన "సరళ హిందీ" వ్యాకరణ. 1. 2 3 భాగములలో 3 వ భాగమును తొలగించ వలసియున్నది. 1, 2 భాగములతోనే సమగ్రమైన పాఠ్య ప్రణాళిక పోందుపరచబడి యున్నది కదా ?

కాలేజీలు తెరచి పూర్తిగా 4 మాసములైనదనూ, మొదటి సంవత్సరమునకు నిర్ణయించిన "గద్యాలోక" అంతరపరములనూ ముద్రణాలయమునుండి మా కైతే అట్టి కాలేదు.

కాన హిందీయేతర ప్రాంతమున గల యీ హిందీ పాఠ్య ప్రణాళికా భారమును సమగముగా పరిశీలించి, తగ్గించినచో హిందీ భాషా ప్రచారమునకు తగు దోహదమిచ్చినట్లగునని బోర్డు ఆఫ్ ఇంటర్ మీడియేట్ ఎడ్యుకేషన్ వారిని సవినయముగా ప్రార్థించు చున్నాను.

ఇట్లు
వై. సుబ్బారాయుడు,
జె యిర్. (హిందీ) ప్రభుత్వ జూనియర్ కాలేజ
అర్కటూరు, నెల్లూరు జిల్లా

పాలకొల్లు బస్‌స్టాండును విస్తృత పరచాలి

మహాశయా !

మన గోదావరి జిల్లా పాలకొల్లు బస్‌స్టాండు ఇరుకుగా వుండి ప్రయాణీకులకు ఇబ్బందులు కలుగుచున్నవనేక యాభై మంది ప్రతిరోజు వందలాది బస్సులు వస్తూ పోతూనూ ఎన్నడూ బస్‌స్టాండ్ కిటకిట లాడుతూ వుంటుంది. దానితోబాటు లారీలు కూడా మిక్కుటంగా వుంటుంది. జిల్లాలో ప్రముఖ వర్తక కేంద్రం అయిన పాలకొల్లు బస్‌స్టాండ్ చిన్నదిగా వుండటంచేత జేబు దొంగతనాలకు, ప్రయాణీకులకు మధ్య పోట్లాటలు తరచుగా జరుగుతూ వుండటం మరియు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం బస్‌స్టాండ్‌ని పడమరగాను, దక్షిణంగాను విస్తరణ చేయటకు చాలా భాగ్యం వున్నది. అనేక సందర్భాలలో అధికారులకు అనేక సంస్థలవారు విన్నవించుకొన్నా, ఇంతవరకు ఏ నిర్ణయమైన తర్వ తీసుకోవడం జరగలేదు. పాలకొల్లు బస్‌స్టాండ్ విస్తృత పర్చవలసిన అవసరతపై ఆర్. టి. సి. నర్సాపురం డిపో అధికారులు కూడా విశదమైన నివేదికలు పంపినట్లు తెలియచేస్తున్నారు. బస్‌స్టాండ్‌ను విస్తృతపర్చడానికి కావలసిన స్థలం పాలకొల్లుమున్సిపాలిటీదియాలున్నది. వ్యక్తుల భూమి స్వాధీనం చేసుకొనక్కర్లేదు.

నర్సాపురం డిపో అవరణ కూడా విస్తృతం చేయటకు ఉత్తరాన వున్న నర్సాపురం మున్సిపాలిటీ స్థలం స్వాధీనం చేసుకోవలసి వున్నది, ఇది కూడా అనేక సంవత్సరాలుగా పెండింగులో వున్నది తప్ప, పని జరుగుటలేదు. పాలకొల్లు బస్‌స్టాండ్, నర్సాపురం డిపో అవరణలను విస్తృతం చేయుటకు మున్సిపాలిటీ స్థలాలు స్వాధీనం చేసుకోవడంలో జిల్లా రెవిన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఇక్కడి వారు కోరుతూ వున్నారు.

ఇట్లు,
ఎ. గంగరాజు

ఇంటర్ ఇంగ్లీషు పుస్త

గ్రామాలు-పట్టణాలమధ్య అంతరాలు

డ్రాఫ్ట్స్‌మన్ పలెటూరులో పోస్టు చేస్తే వెళ్ళడు, పల్లెటూరు నుంచి ఎవరైనా పట్టణానికి వస్తే మరో ప్రపంచంలోకి వచ్చినంత వింతగా అన్నీ చూస్తూండాడు కాస్త జబ్బు చేస్తే పట్టణానికి రావాల్సిందే మాటలో నీళ్ళుతోడే మోటారు చెడిపోతే పట్నానికి పట్టుకొని వెళ్ళాల్సిందే ఆసీరక్షణమే విధి నిర్వహణలో పల్లెప్రాంతాలకు వెళితే, ఆదరాబాదరాగా మళ్ళా దగ్గర్లోవున్న పట్టణానికి వచ్చేస్తాడు. ఇవన్నీ గ్రామజీవితానికి, పట్టణ జీవితానికి మధ్యగల అంతరాన్ని తెలియచేస్తాయి

అలాగే ప్రాంతీయ అసమానతలు కూడా కళ్ళ ముందుకున్నా కన్పిస్తుంటాయి. రాయలసీమ తెలంగాణా ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాలు; కొస్తా ప్రాంతం అభివృద్ధి చెందిన కోవకు చెందింది ఈ అసమానతలు అంతరాలు తొలగాలని ప్రాంతీయ కమిటీలు ఏర్పరచుకొన్నాం. ఒక రకంగా అరుస్తూతాల వధకం కూడా ఈ అసమానతలను తొలగించటానికే ఉద్దేశింపబడింది. గత కొలది సంవత్సరాలుగా సమాజంలో వివిధ వర్గాలమధ్య అంతరాలను తొలగించటానికి బలహీన వర్గాల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నాం. అనేక అంతరాల పొంతర్లను తొలగించడానికి కృషిచేస్తున్న ప్రయత్నంలో గ్రామీణ పట్టణ ప్రాంతాల అసమానతలను తొలగించాల్సిన అవసరతను గురించి విస్మరించలేం కనిపిస్తుంది. కాని ఈ అసమానతలను అలా ప్రక్కన పెట్టడానికి వీలులేనంత తీవ్రంగా వున్నాయి.

నగరంలోని "సిటీబస్" సంస్థ ప్రధానాధికారి (రెక్టర్) శ్రీ యస్ వి యస్. శర్మ అదే సంస్థలోని పని చేస్తున్న పాకిస్థీ ఎద్యుక్షుడు డాక్టరు పి యస్ రామన్, డాక్టరు ఇ. యస్ శ్రీనివాసన్ 1970 71 సంవత్సరాలమధ్య మార్పులను సేస్తను లెక్కల ఆధారంగా పరిశీలించగా గ్రామ - పట్టణ సంబంధాల గురించిన అనేక విషయాలు వెల్లడయ్యాయి

గ్రామాల్లో బిజ వేతనాలు తగ్గి పట్టణాల్లోని బిజ వేతనాలు పెరగటం వల్ల మధ్య అంతరం 19 శాతం పెరిగింది 1961.62 నాటికే వున్న అంతరం మరింత పెరిగి పరిస్థితి మరింత అధ్వాన్నమైందని పేర్కొన్నారు.

పల్లెవాసుల, పట్టణ ప్రజల నెలవారీ సగటు ఖర్చు మధ్య 30 శాతం తేడా వుంది దశాబ్దం ప్రారంభంలో పల్లెవాసులు వంటనూనెలు, వస్త్రాలకోసం పట్టణవాసుల కన్నా ఎక్కువే ఖర్చు చేసేవారు. కాని దశాబ్దం చివరకు వచ్చేసరికి పరిస్థితి తారుమారైంది తిండిగింజల కోసం ఉభయులూ సమంగానే ఖర్చు చేసేవి. వస్త్రాలు పాలు. పెరుగుల కోసం పల్లెవాసుల ఖర్చు తక్కువే రాష్ట్రాన్ని ఏడు ప్రాంతాలుగా విభజించి 1971-72 లో సగటున ఎంతెంత ఖర్చు చేస్తున్నారో చూడగా అతి పేద ప్రాంతంలో చేసే ఖర్చుకన్నా అతి ధనవంతమైన ప్రాంతంలో ఖర్చు రెట్టింపు వుంది విశాఖ జిలాలో అత్యధిక భాగం. తూర్పుగోదావరిలో మిట్ట ప్రాంతాలు అతి పేద ప్రాంతాలు. కృష్ణా పశ్చిమగోదావరి, తూర్పుగోదావరిలో మిగతా ప్రాంతం అతి ధనవంతమైన భాగంగా ఎంచటం జరిగింది.

విద్యా, వైద్యసౌకర్యాలు, రోడ్డు రవాణా సౌకర్యాల విషయంలో ఈ అంతరాలు మరింత అధ్వాన్నంగా వున్నాయి విద్యుచ్ఛక్తి లేని పట్టణ ప్రాంతం సుమారుగా లేదని చెప్పవచ్చు. కాని విశాఖ శ్రీకాకుళం ఆదిలాబాద్ గ్రామీణ జిల్లాల్లో గ్రామీణ ప్రాంతాల్లో కనిపించే 50 శాతం ప్రజలుకూడా ఆ సౌకర్యానికి నోచుకోలేదు అదే సమయంలో తూర్పుగోదావరి పశ్చిమ గోదావరి, కృష్ణాజిలాలలో 80 శాతం ప్రజలకు విద్యుద్దీపాల సౌకర్యం వుంది. గ్రామాల్లో ప్రతి అయిదుగురిలో నలుగురికి విద్యా గంధం లేదు. పట్టణాల్లో ప్రతి రెండవ వ్యక్తి మాత్రమే నిరక్షరాస్యుడు. తదుపరి సంవత్సర విషయాలో రెండు అత్యంత ప్రాముఖ్యమైన విషయాలు వెలడయ్యాయి ఒకటి: గ్రామాలలో నిరక్షరాస్యత తగ్గింది. పట్టణాల్లో నిరక్షరాస్యత పెరిగింది (కొద్దిగా మాత్రమే కావచ్చు) రెండు: ఉభయ ప్రాంతాల్లోనూ పురుషులకన్నా స్త్రీలే వేగంగా అక్షరాస్యతను అలవర్చుకొంటున్నారు:

రోడ్డు, రవాణా సౌకర్యాల విషయంలో మరీ అన్యాయంగా వుంది రాష్ట్రంలోని 29466 గ్రామాల్లో 7786 గ్రామాలకు మాత్రమే పక్కా రహదార్లు 445 గ్రామాలకు మాత్రమే రైలు సౌకర్యాలున్నాయి గ్రామాలకు విశాఖపట్నం కడ్డాలోద్దేశ్యం తూర్పుగోదావరిజిల్లాలో 80 శాతం గ్రామాలకు, విశాఖలో 40 శాతం గ్రామాలకు ఆ కడ్డారోడ్లు కూడా లేవట. గుంటూరుజిల్లా అధ్వానం వండింది. నగరం గ్రామాలకు పక్కా రోడ్డు రైలు సౌకర్యాలు వున్నాయి. పోస్టల్ సౌకర్యాలు ఇంతగా విస్తరిస్తున్నా 11 కలాలో ప్రతి నూరు చదరపు కిలోమీటర్ల ప్రాంతానికి నాలుగు పోస్టాఫీసులు మాత్రమే వున్నాయి

ఇక ఆరోగ్య సౌకర్యాల విషయం చూద్దామనుకుంటే పట్టణాల్లో అన్నిహంగులూ వున్న ఆసుపత్రులు అందుబాటులో వున్న విషయం అందరికీ తెలిసినదే హైదరాబాద్‌లో ప్రతి పెయ్యి మందికి ఇరవై ఎనిమిది పడకలుండగా, గ్రామీణ ప్రాంతాల్లో ఒకటి నుంచి ఆరు కన్నా ఎక్కువ పడకలు లేవు కృష్ణా జిల్లాలో వున్న పడకల్లో సగం విజయవాడ పట్టణం లోనే వున్నాయి ఒంగోలు, అదిలాబాద్, కరీంనగర్, అనంతపురం, వరంగల్, విశాఖ జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి నూరు చదరపు కిలోమీటర్ల ప్రాంతానికి ఒక వైద్యశాల కూడా లేదు

దేశవ్యాపితంగానే కనవచ్చే అసమానతలు ఆంధ్రదేశంలో మరీ కొట్టాచ్చినట్లు కనపడుతున్నాయని ఈ ఆర్థిక వేత్తలు అభిప్రాయపడ్డారు అంతరాలను తొలగించటానికి ఎంత పెద్ద ఎత్తున కృషి చేయాల్సి వుందో ఈ పరిశీలన తెలియచేస్తుందని వారన్నారు

(డి. ఎన్ ఎస్)

ఇళ్ళస్థలాల పట్టాలకై విజ్ఞప్తి

వినుకొండ నవంబరు 15

వినుకొండలోని ఇందిరానగరులో హరిజనులు, బలహీనవర్గాలవారు 400 మంది ఊళ్ళు వేసుకొని మూడేండ్ల నుండి నివసిస్తున్నా యింతవరకు రెవిన్యూ అధికారులు పట్టాలు మంజూరు చేయడం లేదని ఈనెల వినుకొండ సందర్శించిన హరిజన సంక్షేమ శాఖమంత్రి శ్రీ మహేంద్రనాథ్‌కు విద్యామంత్రి శ్రీ యం వి. కృష్ణారావుకు ఇందిరానగరుకాలనీ వాసుల తరపున వినతి పత్రాలందచేయబడ్డాయి

పంచాయితీ యీ స్థలాన్ని పేదలకు యివ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించినప్పటికి రెవిన్యూ అధికారులు ఆటంకాలు సృష్టిస్తున్నారని తెలియచేశారు.

మంత్రి వినతపత్రం అందచేసిన పర్యటనవిధివర్గంలో జాలూకా కమ్యూనిస్టు [illegible] అధ్యక్షులు శ్రీ బోడేపూడి [illegible] యువజన నాయకులు [illegible] అమరావతి పర్సాద్, శ్రీ ఇస్మాయిల్, [illegible] నాయకులు శ్రీ పర్వతన్న, శ్రీ పటరాజ్. ఇందిరానగర్ కాలనీ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ మోషే శ్రీ మదర్సనం తదితరులున్నారు.

పట్టాల త్వరలో యిచ్చేందుకు రిధాన్యూ అధికారులకు సిఫారసు చేస్తామని మంత్రి వాగ్దానం చేశారు

హరిజనుల సొసైటీకి ప్రారంభోత్సవం

విజయవాడ జాలూకా దాట్రగడ్డపాడు హరిజన సొసైటీ ప్రారంభోత్సవ సభకు శ్రీమతి [illegible] లవణం అధ్యక్షత వహించారు

సొసైటికి హరిజన సంక్షేమ శాఖమంత్రి శ్రీ మహేంద్రనాథ్ ప్రారంభోత్సవం చేశారు

[illegible] శ్రీ మోహన్ మాదవరావు [illegible] చేశారు,

[illegible] వారి ఆధ్వర్యంలో [illegible] చేశారు,

సార్ క్రింద 13 బ్లాకులకు [illegible]కై విజ్ఞప్తి

[illegible] జాలూకాలో నాగార్జునసాగర్ క్రింద 13 బ్లాకులలో దాదాపు 25 గ్రామాల 30 వేల ఎకరాలకు దాన్యం సంవత్సరం సరఫరా చేయబడినది ఇంజనీర్లుతో రైతులు ఆందోళన చెందుతున్నారు

ప్రాంతంలో వర్షాభావ, మిరపపైర్లు నష్టపోవడం వుంది.

కనుక ప్రభుత్వం 12, 13 బ్లాకులకు నీరివ్వడంకు నీరు అందించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

[illegible] ఆఫీసర్స్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శిగా [illegible] కృష్ణయ్య

విజయవాడ, నవంబరు 12

ఆంధ్ర ప్రావిన్షియల్ సివిల్ సర్వీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ డి దశరథ మిరిడి అసోసియేషన్ అర్జనైజింగ్ కార్యదర్శిగా [illegible] వెంకయ్య (గుంటూరు [illegible] జాలూకా కలెక్టరు)ను నియమించారు.

పరిస్థితి యిలాగే కొనసాగితే కమ్యూనిస్టుపార్టీ సహించబోదు

మహబూబ్ నగర్ సభలో శ్రీయుతులు సుధాకరరెడ్డి, ధర్మభిక్షం హెచ్చరిక

మహబూబ్‌నగర్, నవంబరు 14

హరిజనులు, యితర బలహీన వర్గాల ప్రజలు గ్రామసీమలలో ప్రశాంతంగా జీవించడానికి కూడా వీలులేని భద్రతలేని పరిస్థితులు చూస్తూన్నామ్ దోపిడీ వర్గాలు ఇలాగే కొనసాగించి దరిస్తే భారత కమ్యూనిస్టు పార్టీ వ్యవసాయ కార్మికసంఘం యితర ప్రజా సంఘాలు చూస్తూ వూరుకోబోవని రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ మదనం మోహనరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ ధర్మభిక్షం తీవ్రంగా హెచ్చరించారు.

మహబూబ్ నగర్ జిల్లా హరిజన, గిరిజన, బలహీనవర్గాల హక్కుల పరిరక్షణ సదస్సు ముగింపు సందర్భంగా యిటీవల జడ్చర్లపూర్‌లో జరిగిన పెద్ద బహిరంగసభలో ప్రసంగిస్తూ వారు పై విధంగా హెచ్చరించారు.

జిల్లా రైతు సంఘనాయకులు శ్రీ కె గోపాలరావు బహిరంగ సభకు అధ్యక్షత వహించారు.

కొడిగూడెవద్ద జరిగిన బహిరంగ సభలో వేలాదిమంది పేద ప్రజలు మదూరు గ్రామాల నుండి వచ్చి పాల్గొన్నారు. అంతకుముందు గణేశ్ టాకీస్‌లో జరిగిన జిల్లా సదస్సుకు అధ్యక్షత వహించిన కమ్యూనిస్టు తిమ్మప్ప కేసు పెట్టేస్థితి వుండేది ఇప్పుడు అదికూడా లేదు అందువల్ల కేసుల సంఖ్య తక్కువ వుండొచ్చు నని అన్నారు కళ్ళముందు స్పష్టంగా కనిపిస్తున్న వాస్తవాన్ని దాచ్చడానికి తిరస్కరించి ఇలాంటి తుచ్ఛ వాదనలతో కాలక్షేపం చేయడం పాలకవర్గ ప్రతినిధి కక్షులు చేయాల్సిన పనికాదని ఆయన స్పష్టపరిచారు

పై సందర్భంగా శ్రీ హోతీలక్షాతోపాటు స్థానిక సంఘ నేతలు శ్రీ యస్, యస్. రామారావు, శ్రీ టి. కె. రత్నం మొత్తం నష్టం వాటిల్లిన ప్రాంతాలలో పరిశీలించి పరిహారం కలిగించాలని డిమాండ్ చేసింది.

కేతపల్లిలో హరిజనులను ఇళ్ళస్థలాలు ఇంకుండు వారిస్వాధీనంలోకి వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని, వారిపై బహిష్కరణలకు పాల్పడుతున్న భూస్వాములను, అగ్రకులాల వారిని కఠినంగా శిక్షించాలని తీర్మానం కోరింది

బహిరంగసభ

బహిరంగసభలో శ్రీ సుధాకర్ ప్రసంగిస్తూ హరిజనులు, ఇతర బలహీన వర్గాల ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు కూడా వీలు లేని పరిస్థితులను జనతాప్రభుత్వాలు ఏర్పడ్డాక వచ్చి ధైర్యంతో భూస్వాములు కలిగిస్తున్నారని తెలిపారు అందువల్లనే ఈ పేద, బలహీన వర్గాల ప్రజలను సమీకరించి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని లక్షణ కర్తవ్యంగా కమ్యూనిస్టుపార్టి యితర ప్రజా సంఘాలు చేపట్టాయన్నారు

హరిజనులపై దాడులకు సంబంధించిన "కేసుల" సంఖ్య తగ్గించడానికి కొందరు చేస్తున్న వాదనను ప్రస్తావిస్తూ "[illegible] కమిటీ రిపోర్టు తిమ్మప్ప కేసు పెట్టేస్థితి వుండేది ఇప్పుడు అదికూడా లేదు అందువల్ల కేసుల సంఖ్య తక్కువ వుండొచ్చు" అని అన్నారు కళ్ళముందు స్పష్టంగా కనిపిస్తున్న వాస్తవాన్ని దాచ్చడానికి తిరస్కరించి ఇలాంటి తుచ్ఛ వాదనలతో కాలక్షేపం చేయడం పాలకవర్గ ప్రతినిధి కక్షులు చేయాల్సిన పనికాదని ఆయన స్పష్టపరిచారు

బెర్వీలో హరిజనులను మూకుమ్మడిగా హత్య చేయడానికి కారకులైన భూస్వాములు జాబేదారుడైన జాపన పట్యాడు స్వేచ్ఛగా తిరుగుతున్నాడని, బెర్వీకేసు గతేమైందో ఎవరికీ తెలియదు అని శ్రీ సుధాకర్ అన్నారు.

దేశ రాజకీయ పరిస్థితులు గురించి ఆయన తన సుదీర్ఘ ప్రసంగంలో వివరిస్తూ, దేశ సమస్యల పరిష్కారానికి వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్య సంఘటన ఒక్కటే మార్గం కావడన్నారు.

ప్రదేశ్ గిర పనివారల సంఘ అధ్యక్షులు శ్రీ వి. ధర్మభిక్షం మాట్లాడుతూ, హరిజనులు యితర వ్యవసాయ కార్మికులు సమైక్యంగా పిల్చి సంఘటితం గావిడే తమ హక్కులను పరిరక్షించుకోలేరని పేర్కొన్నారు.

నానాటికి పెరుగుతున్న దాడులు, దుర్భర పరిస్థితులను అనుభవిస్తూ పేదలు అలాగే పడి వుంటారనుకోవడం పొరపాటని ఆయన భూస్వామ్యవర్గాలు, అగ్రకులాల దురహంకారులైన పెత్తందారులను హెచ్చరించారు.

ఇందిరాగాంధీ గాని, మొరార్జీగాని పేద వ్యవసాయ కార్మికులకు ఒరగబెట్టేదేమీ వుండదని కాంగ్రెస్, జనతాపార్టీలు రెండూ బూర్జువా పార్టీలన్న సంగతి మరచిపోవద్దని ఆయన పేదలకు, మధ్య తరగతి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అనంతరం శ్రీ గోపాలరావు ప్రసంగిస్తూ భూస్వాములు చేసే కుట్రలు, మోసాలకు లొంగవద్దని రైతాంగానికి విజ్ఞప్తి చేశారు. హరిజనులు, యితర పేద బలహీనవర్గాలు వ్యవసాయ కార్మికులు, రైతులు సమైక్యంగా పిల్చి భూస్వాముల కుట్రలను పమ్మ చేయాలని కోరారు అప్పుడే రైతు ప్రయోజనాలకై పోరాటానికి పెద్దబలం చేకూరుతుందన్నారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యం లింగారెడ్డి ప్రసంగిస్తూ జిల్లా అంతటా, గ్రామగ్రామాన వ్యవసాయకార్మిక సంఘం శాఖలు ఏర్పాటు చేసుకోవాలని, వున్న శాఖలను మరింత బలపరుచుకోవాలని కోరారు.

సభలో ఇంకా జిల్లా, తాలూకా, పట్టణ కమ్యూనిస్టు సమితి, యువజన, విద్యార్థి సమాఖ్యల నాయకులు శ్రీయుతులు డి. నరసింహారెడ్డి డి. కోదండం, యం వీరన్న గౌడ్, క్రిష్ణమాదారి, జి హన్సేన్‌లు ప్రసంగిస్తూ, భూస్వాముల దౌర్జన్యాలను ప్రతిపటించడంతోబాటు, హరిజనుల హక్కుల పరిరక్షణ, భూ సమస్య పరిష్కారం కోసం పోరాటాలలో తమ తమ సంఘాల తరపున పూర్తి తోడ్పాటును, సన్నద్ధతను ప్రకటించారు.

కాంగ్రెస్, జనతాపార్టీల సోషలిజం బూటకం

వామపక్ష, ప్రజాతంత్ర ఐక్య సంఘటనే సరైనశక్తి అని శ్రీ రాజశేఖరరెడ్డి స్పష్టీకరణ

మార్కాపురం, నవంబరు 15

మనిషిని మనిషి దోచుకొని, వర్గాలకు తావులేని శాస్త్రీయ సోషలిజమే నిజమైన సోషలిజమని కాంగ్రెస్, జనతా పార్టీల సోషలిజం బూటకమైనదని వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు ఐక్యతా శక్తే అలాంటి శాస్త్రీయ సోషలిజానికి గమ్యాన్ని సుగమం చేయగలదని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ వీలం రాజశేఖరరెడ్డి యిక్కడ స్పష్టంచేశారు.

ప్రకాశంజిల్లా మార్కాపురంలో ఈ నెల 7 న అక్టోబరు విప్లవ వార్షికోత్సవం సందర్భంగా గొప్ప పూరేగింపు, అనంతరం జరిగిన బహిరంగ సభలో శ్రీ రాజశేఖరరెడ్డి ప్రసంగించారు.

తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ రావూరి చెంచయ్య అధ్యక్షతనయిన బహిరంగ సభ జరిగింది. తాలూకా యువజన సమాఖ్యకార్యదర్శి శ్రీ ఎం నారయ్య స్వాగతం చెప్పారు

శ్రీ రాజశేఖరరెడ్డి ప్రసంగిస్తూ ఒకనాడు పెట్టుబడిదారులు, సామ్రాజ్యవాదులు హేళన చేసిన కష్టజీవులే ఈ పెట్టుబడిదారీ వ్యవస్థ పునాదులు పెకలించివేసే, యీనాడు పాలన సాగించడమే కాక, మనిషిని మనిషి దోచుకొనేవిమహోన్నతసమాజాన్ని సృష్టించుకొన్నారని ఎన్నో చారిత్రాత్మక విజయాలు సాధించి, అన్ని రంగాలలో ప్రపంచ స్థాయిలోనే అగ్రభాగన నిలిచారని, సోషలిస్టు వ్యవస్థ బలపడ తరమయ్యేందుకు దేశ దేశాల విముక్తి ఉద్యమాలకు, స్వాతంత్ర్య పరిరక్షణకృషికి అండదండ లందిస్తున్నారని అది సోవియట్ యూనియన్ ప్రభుత్వప్రజల త్యాగశీలతకు, లక్ష్యశుద్ధికి జాజ్వల్యమాన సోదాహరణంగా వివరించారు.

మనదేశంలో కొన్నిటికుగా కాంగ్రెస్ ఈనాడు జనతాపార్టీ సోషలిజం గురించి వర్ణించినా, అవి రెండూ కపటవిషపూరితాలనను విజయమయిన సోషలిజం నిర్మాణాన్ని కోరుకునేవికావని, అవిరెండూ పెట్టుబడిదారులకు భూస్వాములకుఅండగా నిలిచేవేనని, వాటికి ప్రత్యామ్నాయం వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యసంఘటన మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు.

పెట్టుబడిదారులకు మరింత పూతమిచ్చే ఆ రెండుపార్టీల విధానాలకు కమ్యూనిస్టు పార్టీ ఎన్నడూ వ్యతిరేకమేనని, అయితే ఆ రెండుపార్టీలలో వున్న అడ్డుదుడుకు వాదులు, ప్రగతిశీల శక్తులను కలుపుకొని కమ్యూనిస్టు, మార్క్సిస్టు, లిబరల్ గ్రూపులు ఐక్యతా శక్తిగా నిర్మాణం కావడమే తక్షణ కర్తవ్యమని అన్నారు.

జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ పెడవలి శ్రీరాములు సోవియట్ విప్లవాన్ని జయప్రదం చేసుకొనేందుకు ఎన్ని అటుపోట్లు తిన్నదో ప్రపంచ వ్యాపితంగా సోషలిస్టు సమాజ నిర్మాణానికి అంతకన్నా ఎక్కువగా శ్రమిస్తూ మహోన్నత ఆశయంకో ముందుకు సాగుతున్నదని వివరిస్తూ మన దేశంలో వామపక్షప్రజాతంత్రశక్తుల ఐక్యసంఘటన నిర్మాణం జరిగినప్పుడే ఆ ఆశయానికి మనం నిజమైన నివాళి అర్పించినవాళ్ళమవుతామని, అందుకై కమ్యూనిస్టుశక్తులు, గ్రూపులు ఏకం కావాలని అన్నారు.

కరీంనగర్‌లో

కరీంనగర్‌లో ఈనెల 7 న ఇస్కాన్ ఆధ్వర్యాన అక్టోబరు విప్లవ వార్షికోత్సవ బహిరంగసభ జరిగింది. శ్రీ ఎ. రాజిరెడ్డి అధ్యక్షత వహించారు.

ముఖ్య అతిథిగా హాజరైన మద్రాసులోని సోవియట్ కాన్సులేట్ జనరల్ సెక్రటరీ విసువోనోవ్ ఇస్కాన్ కార్యదర్శి శ్రీ జె. మధుసూదనరావు పూలమాలాంకృతులైన ఎం.పి.టి యు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వి. ఎస్. కవర్తి విజ్ఞప్తి చేశారు

భీమవరంలో యీనెల 7న జరిగిన అక్టోబరు విప్లవ వార్షికోత్సవ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్, జనతా పార్టీలు రెండూ పెట్టుబడిదారీ, భూస్వామ్య వర్గాల పార్టీలేనని, అలాంటి వాటిలో దేనితోనూ రాజీయత్నం ముడిపెటకోవలసిన అవసరం లేదని, అలాటి ఆ పార్టీలోని ప్రగతిశీల శక్తులను, వ్యక్తులను కలుపుకోవటం ద్వారానే విస్తృత ఐక్యసంఘటన నిర్మాణం, సమస్యల పరిష్కారంసాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. అంతేగాని ప్రజాస్వామ్యాన్ని రక్షించే పేరుతో జనతా పార్టీతో మార్క్సిస్టుపార్టీ కలవాలనుకోవటం ప్రజాస్వామ్యానికే ద్రోహం చేయటమే అవుతుందన్నారు.

సోవియట్ యూనియన్‌కార్మిక కర్షకమధ్యతరగతిజీవులు విప్లవాన్ని రక్షించుకునేందుకు సాగించిన పోరాటం, చేసిన త్యాగాలు గుర్తు చేస్తూ ఆ మార్గంలో, ఆ పెలుగులో వామపక్ష ప్రజాతంత్ర శక్తులన్నీ ఏకమై పోరాటం సాగించటం తక్షణ కర్తవ్యమన్నారు కాంగ్రెసుప్రభుత్వం కూలిపోవటానికి కారణాలు, జనతా ప్రభుత్వం యీనాడు అనుసరిస్తున్న విధానాలు ఒకటేనని, ఆ రెంటికీ అధిగమించేందుకు వామపక్ష ప్రజాతంత్ర సంఘటన నిర్మాణం కావటమే యీ దేశ భవిష్యత్తుకు మార్గమని స్పష్టం చేశారు.

జిల్లా సెక్రటరీ యూనియన్ నాయకులు మారెళ్ళ నరసింహారావు ఐక్య కార్మిక ఉద్యమం ఆవశ్యకతను తెలిపారు

సభకు తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ బోడపాటి వెంకటరెడ్డి నాయకుడు అధ్యక్షత వహించారు పట్టణ పార్టీ నాయకులు శ్రీ వీరవల్లి సత్యనారాయణ స్వాగతం చెప్పారు.

కరువు నివారణకై చర్యలు

వరంగల్ జిల్లా కమ్యూనిస్టు సమితి డిమాండ్

వరంగల్, నవంబరు 14

వరంగల్ జిల్లాలో ఈ సంవత్సరం ఎన్నడూ ఎరుగని విధంగా కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, పేదల పైర్లు ఎండిపోవడంతో పాటు కనీసం త్రాగటానికి నీరు, పశువులకు మెతకూడా కరువై, దిక్కుతోచని పరిస్థితి నెలకొని వున్నదని, ఈ తీవ్రమైన కరువు నివారణకు ప్రభుత్వం వెంటనే కదిలి సమర్థవంతమైన జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం కోరింది

ఈ నెల 5, 6 తారీఖులలో టి. వెంకట్రాములు, శ్రీనివాసభద్రంల అధ్యక్షతన పార్టీ కమ్యూనిస్టు సమితి సమావేశం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగింది. సమావేశానికి రాష్ట్ర కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ నల్లమల గిరి సదాశివరావు హాజరయి ఇటీవల జాతీయ సమితి, రాష్ట్రసమితి చేసిన నిర్ణయాలను వివరించారు. సమావేశం అభరులోగా జిల్లా మహాసభ జరుపుకోవటం, ఆ తరువాత తాలూకా మహాసభలు పూర్తి చేయాలని నిర్ణయించబడింది

తొర్రూరులో జిల్లా మహాసభ

జిల్లామహాసభను జనవరి ఆఖరువారంలో మహబూబాబాద్ తాలూకా తొర్రూరు గ్రామంలో జరుపడానికి నిర్ణయాలు తీసుకోబడ్డాయి

అలాగే జాతీయ సమితి నిర్ణయం ప్రకారం 19/8 జనవరి మొదటివారంలో చేయాల్సిన సత్యాగ్రహంలో పాల్గొనాలని నిర్ణయించుకోబడింది.

తుపాను బాధితులకు ఆర్థిక సహాయానికై విజ్ఞప్తి

శింగరాయకొండ, నవంబరు 14

ప్రకాశం జిల్లా కందుకూరు తాలూకా శింగరాయకొండ గ్రామంలోను, చుట్టుప్రక్కల ప్రాంతాలలోను ది 31.10.77 తేదీన సంభవించిన తుపాను కారణంగా ధ్వంసమైన ఇండ్లు తిరిగి నిర్మించుకొనేందుకై బలహీనవర్గాలవారికి ఆర్థిక సహాయం చేయాలని తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి శ్రీ టి కె రత్నం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన దరిమిలా తాలూకా కార్యాలయము నుండి సదరు విషయమై వివరాలు విమిత్తము శ్రీ హోతీలక్షాను పంపారు. ఆయన నష్టము వాటిల్లిన ప్రాంతమంతా తిరిగి పరిశీలించి వివరాలను సేకరించి మొత్తము 74 ఇండ్లకు ఆర్థిక సహాయం చేయాలని సిఫారసు చేశారు

పై సందర్భంగా శ్రీ హోతీలక్షాతోపాటు స్థానిక సంఘ నేతలు శ్రీ యస్, యస్. రామారావు, శ్రీ టి. కె. రత్నం మొత్తం నష్టం వాటిల్లిన ప్రాంతాలలో వివరాలు సేకరించడములో తోడ్పడినారు,

ఇళ్ళు కోల్పోయి విలవల నీడలేక నానాబాధలు పడుతున్న బలహీన వర్గాలవారికి చెందిన సదరు 74 కుటుంబాలవారికి సకాలంలో ఆర్థిక సహాయంచేసి తిరిగి యీళ్ళను నిర్మించుకొనేందుకు తోడ్పడాలని జిల్లా కలెక్టరుకు శ్రీయుతులు టి కె.రత్నంగారు: ఎస్ యస్. రామారావులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కల్తీ వ్యాపారికి జైలు శిక్ష

భట్టిప్రోలు, నవంబర్ 15

కార్తీపాలు అమ్మిన నేరానికి శ్రీకుక్కల పాంబయ్యకు రేపల్లె జుడీషియల్ మజిస్ట్రేట్ శ్రీ ఎం. పాండురంగస్వామి 3 నెలలు జైలుశిక్ష, రు. 500 జరిమానా విధించారు.

గ్రామ పంచాయితీ వుడ్ ఇన్స్పెక్టర్ శ్రీ ఏ. సీతారామ శాస్త్రి ప్రాసిక్యూషన్ దాఖలు చేశారు.

సంఘం శాఖలు ఏర్పాటు చేసుకోవాలని, వున్న శాఖలను మరింత బలపరుచుకోవాలని కోరారు.

సభలో ఇంకా జిల్లా, తాలూకా, పట్టణ కమ్యూనిస్టు సమితి, యువజన, విద్యార్థి సమాఖ్యల నాయకులు శ్రీయుతులు డి. నరసింహారెడ్డి డి. కోదండం, యం వీరన్న గౌడ్, క్రిష్ణమాదారి, జి హన్సేన్‌లు ప్రసంగిస్తూ, భూస్వాముల దౌర్జన్యాలను ప్రతిపటించడంతోబాటు, హరిజనుల హక్కుల పరిరక్షణ, భూ సమస్య పరిష్కారం కోసం పోరాటాలలో తమ తమ సంఘాల తరపున పూర్తి తోడ్పాటును, సన్నద్ధతను ప్రకటించారు.

భూమి పోతుందన్న భీతితో పేదలపై అబద్ధం కేసు పెట్టించిన భూస్వామి !

నల్గొండ, నవంబరు 4

నల్గొండ తాలూకానకిరేకల్ సమితివల్లూరు గ్రామంలో తన భూమి దక్కుకుండా పోతుందేమోనన్న భయంతో, కక్షతో ఎలాంటి సంబంధంలేని పేదలపై అబద్ధపు కేసు పెట్టించడం వల్లవారు భయాందోళనలచెందుతున్నారు.

గ్రామంలో సర్వే నెంబరు 54 భూమి గార్ల నర్సింహారెడ్డికి చెందినది ఆ గ్రామానికి చెందిన వెనుకబడిన తరగతుల వారు యిళ్ళస్థలాలకై ఆ భూమిని మంజూరు చేయాలిందిగా కోరుతూ దిడి.ఓకు దరఖాస్తు యిచ్చి దాదాపు 16 నెలలైంది, కాని యింతవరకు మంజూరు చేయలేదు.

కాని పేదల దరఖాస్తు ఏడవడం వల్ల తన భూమి ఎక్కడ పేదవాళ్ళకు పోతుందోనన్న భయంతో ఆ భూస్వామి అందుతో చెట్లు నాటించాడు ఆ విషయం మరో దరఖాస్తు ద్వారా కలెక్టరుకు తెలియ చేశారు.

పైగా నాటిన ఆ చెట్లను తానే పీకేయించుకొని ఆ పనితో ఎలాంటి సంబంధం లేనిపై పేదలను ఆ చెట్లు పీకారని పోలీస్ స్టేషన్‌లో తప్పుడు రిపోర్టిచ్చి వారిపై కేసు పెట్టించాడు

గత నెల 22న జరిగిన ఈ పనితో పేద ప్రజలు భయాందోళన చెందుతున్నారని ప్రభుత్వాధికారులు వెంటనే కలుగజేసుకొని, ఆ పేదలకు ఆ భూమిని యిళ్ళస్థలాలనుమంజూరు చేయటంతోపాటు వారికి రక్షణ న్యాయం కలిగించాలని నల్గొండ తాలూకా కమ్యూనిస్టుసమితి ఒక ప్రకటనలో కోరింది.

'ఐక్యపోరాటాలకుకమ్యూనిస్టుపార్టీ ఎల్లవేళలా సంసిద్ధమే'

రాజకీయ పోరాటానికి సైతం వామపక్ష, ప్రజాతంత్ర శక్తులన్నీ ఏకం కావాలని శ్రీ ఎం. వి. ఎస్. కవర్ధి పిలుపు

భీమవరం, నవంబరు 3

కార్మిక హక్కుల రక్షణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి కలిసి పోరాడేందుకు కమ్యూనిస్టుపార్టి ఎల్లవేళలా సిద్ధమేనని, ఆ ఐక్యతోనే వామపక్ష, ప్రజాతంత్ర శక్తులన్నీ రాజకీయ పోరాటానికి సైతంఏకం కావాలనీ రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు, ఎ.పి.టి యు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వి. ఎస్. కవర్ధి విజ్ఞప్తి చేశారు

భీమవరంల

ఆర్థికాభివృద్ధిసాధనలో వ్యవసాయ, గ్రామీణాభివృద్ధికి అధిక ప్రాధాన్యత

జనతాపార్టీ కార్యవర్గం రూపొందించిన ఆర్థిక విధాన ప్రకటనలో సిఫార్సు

న్యూఢిల్లీ, నవంబరు 14

రానున్న ఐదు సంవత్సరాల కాలంలో ఆర్థిక రంగంలో ఏడు శాతం అభివృద్ధి రేటును సాధించాలనే లక్ష్యాన్ని జనతాపార్టీ కార్యవర్గం నిర్దేశించింది

ఆర్థికాభివృద్ధి సాధనలో వ్యవసాయ గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యత నిచ్చి పెట్టుబడులు పెట్టి ప్రభుత్వ వనరులలో 40 శాతాన్ని ఇందులో కేటాయించాలని, ప్రభుత్వం, పైస్థాయిలో, అమ్ము సహకార, కుటీర పరిశ్రమ రంగాలకు అర్హవంతమైన ప్రాధాన్యత కల్పించే విధంగా సమగ్ర ఆర్థికాభివృద్ధిని సాధించాలని కార్యవర్గం కోరింది

పాధ్యమైనంత విస్తృతంగా ఆస్థియాజమాన్యాన్ని, ఉత్పత్తిశక్తిసాధనాలను వికేంద్రీకరించాలని, స్వావలంబన లక్ష్యసాధనకు సరైన సాంకేతిక, ఆర్థిక భాగస్వామ్యం విషయంలో ప్రాధాన్యతల కనుగుణంగా, పట్టణ విభాగాలలో కూడిన దృక్పథాన్ని అనుసరించాలని కోరింది.

ఈ విషయాన్ని కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించిన 30 పేజీల ఆర్థిక విధాన ప్రకటనలో పేర్కొనడం జరిగింది

ఆర్థిక విధాన డాక్యుమెంట్‌ను పార్టీ ప్రధాన కార్యదర్శులలో ఒకరైన శ్రీమధు దండవతే పత్రికలకు విడుదలచేస్తూ యిది సమగ్రమైన డాక్యుమెంట్ అని, విస్తృతమైన స్థాయిలో సంప్రదింపుల అనంతరం తుది రూపమివ్వడం జరిగిందని అన్నారు.

దూసంస్కరణల తట్టాలు మూడు సంవత్సరాల్లో అమలు చేయాలని, రెండు సంవత్సరాలలో అన్నటి కన్నదే తప్పనిసరి అరంగా లాండ్ రికార్డులను పూర్తి చేయాలని, కుటీర, గ్రామిణ, భారీపరిశ్రమల రంగాలను స్పష్టంగా నిర్వచించాలని విధాన ప్రకటనలో సిఫార్సు చేయడం జరిగింది

పూర్తి ఉపాధిని సాధించే వరకు కుటీర, గ్రామిణ లేక అమ్ము పరిశ్రమల రంగంలో ఉత్పత్తి చేయడం నిమిత్తమే వస్తువుల ఉత్పత్తికి కొత్తగా పెట్టుబడులు ఎక్కువగా కావలసిన సంస్థలను అనుమతించరాదని డాక్యుమెంటులో పేర్కొన్నారు

నేత,పాదరక్షలు, పట్టులు, చేతివృత్తులవారు వస్తువుల ఉత్పత్తినిపంపుటితరంగం మండి క్రమానుగతంగాతగ్గించాలితద్వారామొత్తంగా పాదరక్షలు, పట్టుల ఉత్పత్తిని ఏడు సంవత్సరాల దశలవారీ కార్యక్రమ పరిధిలో వికేంద్రీకృతరంగానికి కేటాయించాలి

పది ఇళ్లకు అంతకుమించి జనాభావున్న పట్టణకేంద్రాలలోను, ఆ కేంద్రాలకు 15 నుండి 20 కిలోమీటర్ల దూరం వరకుగల ప్రాంతాలలోను కొత్త పరిశ్రమలను ప్రారంభించడాన్ని నిషేధించాలని డాక్యుమెంటు సూచిస్తూంది. ఎంపిక చేసిన ప్రాంతాలకు పరిశ్రమలను తరలించేందుకు ప్రాతిపదిక సౌకర్యాలను ప్రభుత్వం కల్పించాలి.

గృహ నిర్మాణంపై అన్ని రకాల ఆంక్షలను తొలగించాలి. అర్హులవారు అవసరమైన యీ సామాజిక అవసరాన్ని (గృహ నిర్మాణం) తీర్చేందుకు గాను వ్యక్తిగత దొరవారు, సమిష్టి కృషికి పూర్తి అవకాశాలు కల్పించాలి. విలాస వంతమైన భవనాల నిర్మాణానికి అనుమతి యివ్వరాదు సిమెంట్, యితర బిల్డింగ్ పరికరాల ఉత్పత్తిని త్వరితంగా పెంచడం ద్వారా కొరతలు బ్లాక్ మార్కెట్ తిరిగి ఏర్పడకుండా చూడాలి.

పరక్కా ఒప్పందంపై సమగ్రచర్చకు పార్లమెంటులో సభ్యుల డిమాండ్

న్యూఢిల్లీ, నవంబరు 14

భారత్ - బంగ్లాదేశ్ మధ్య గంగా జలాల పంపిణీపై జరిగిన పరక్కా ఒప్పందాన్ని సమర్థిస్తూ ప్రభుత్వం చేసిన ప్రకటనపైన పూర్తి చర్చ జరగాలని పార్లమెంటు ఉభయసభలలో అందోళన చెందుతున్న కొందరు వ్యక్తులు డిమాండు చేస్తున్న దృష్ట్యా, పార్లమెంటులో పూర్తి చర్చ జరుగనున్నట్లు నేడు స్పష్టమైంది

లోక్‌సభలో పరక్కా ఒప్పందంపై ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ మధ్యాహ్న ప్రకటన చేయగా, విదేశాంగ మంత్రి శ్రీ వాజ్‌పాయ్ ప్రధాని తరపున రాజ్య సభలో ఆ ప్రకటనను చదివారు.

ఆ ప్రకటనలో పరక్కా బారేజ్ క్రింద గంగా జలాల పంపిణీకి సంబంధించిన వివాదం పుట్టి పూర్వోత్తరాలను స్థూలంగా వివరించి ఒప్పందంపై సంతకం పెట్టడం, అదే సమయంలో అది అమలులోకి రావడముతో, గత 25 సంవత్సరాలుగా ఉరయదేశాల మధ్య విషమంగా తయారైన సంబంధాలు, భారత ఉపఖండంలో విషవాతావరణం తయారైన రాజకీయ వాతావరణం పరిష్కారం అయిందని తెలిపారు.

శ్రీ దేశాయ్ తన ప్రకటనను చదివి, యింకా సీటులో కూర్చొ నుండానే, శ్రీ సమర్ గుహ (జనతా) శ్రీ పి. కె. తుంగన్, (సి. పి. ఐ) శ్రీ జ్యోతిర్మయిబసు శ్రీ బోసునార్‌చటర్జీ, శ్రీ దినేన్ భట్టాచార్య, (అంతా మార్క్సిస్టులు) శ్రీతిరిత్ చౌధరి (ఆర్. యస్. పి) ఒప్పందంపై తమ అభిప్రాయాలు తెలియచేయడానికి లేచారు. ప్రకటనపై సభ్యులు ప్రశ్నలు వేయడాన్ని నిలుదొక్కనల అనుమతించవని స్పీకర్ శ్రీ యస్. కె. హెగ్డెగారిని వెంటనే కూర్చోబెట్టారు.

ప్రకటనపై తర్వ ఏర్పాటుచేస్తే వారికి మాట్లాడేందుకు అవకాశం యిస్తానని స్పీకరు హామీ యిచ్చారు.

రాజ్యసభలో

రాజ్యసభలో శ్రీ కళ్యాణ్‌రాయ్ (సి. పి. ఐ) శ్రీమతి పూరబిముఖర్జీ, శ్రీ ఆర్. కె. మిశ్రా (ఉభయులు కాంగ్రెస్ సభ్యులు) పరక్కా ఒప్పందం "దాదా దురదృష్టకరమైనదని", యీ ఒప్పందం "అమ్మివేయడమే నని "సంతృప్తి పరచేందుకే" చేసుకున్నారని తలకి విరుగా విమర్శించారు.

భారత్ - బంగ్లాదేశ్ మధ్య జరిగిన ఒప్పందంపై ప్రకటనను విదేశాంగ మంత్రి వాజ్‌పాయ్ చదివిన వెంటనే, ప్రకటనపై చర్చకు అనుమతి యివ్వాలని కోరుతూ పలువురు సభ్యులు ఒక్కుమ్మడిగా డిమాండు చేశారు.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, జరిగిన ఒప్పందాలలో కల్లా యీ ఒప్పందం అత్యంతవిదారకరమైనదని శ్రీ కళ్యాణ్‌రాయ్ (సి. పి. ఐ.) ప్రసంగిస్తూ విమర్శించారు. సంతృప్తి పరచేందుకై చేసుకున్న ఒప్పందం అని అన్నారు.

రాష్ట్రంలో ఎన్నికలపై నిర్ణయం చేయలేదు

రాజ్యసభలో వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 14

ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్ర శాసనసభలకు పార్శ్వికత ఎన్నికలు జరిపే కార్యక్రమానికి సంబంధించి ఎటువంటి నిర్ణయం తీసుకోవడం జరగలేదని నేడు రాజ్యసభలో తెలియజేయబడింది.

ఈ రాష్ట్రాలలో 1978 మార్చిలో ఎన్నికలు జరగవలసి వున్నది.

బాంబు భయంతో ఐర్లాండ్‌లో భారత విమానం దించివేత

లండన్, నవంబరు 14

న్యూయార్కు నుండి లండన్ వెళుతున్న ఎయిర్ ఇండియా జంబోజెట్ విమానంలో బాంబు వున్నదనే వర్తమానం అందటంతో ఐర్లాండ్‌లోని షానన్ విమానాశ్రయంలో దిగింది.

విమానాశ్రయంలో దిగిన తర్వాత భద్రతా సిబ్బంది విమానాన్ని తనిఖీ చేసిందని లండన్‌లోని ఎయిర్ ఇండియా ప్రతినిధి తెలిపారు ఈ విమానంలో 303 మంది ప్రయాణీకులు వున్నారు. సోదా వివరం యింకా తెలియ రాలేదు.

నల్లగొండ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

వివిధ రాజకీయపక్షాల విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబరు15

నల్లగొండ జిల్లాలో అనావృష్టి పరిస్థితి కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. మిర్యాలగూడెం తాలూకాలో నాగార్జునసాగర్ ఆయకట్టు మినహా అన్ని ప్రాంతాలు కరువుకు గురైనాయి.

ఇటీవల వచ్చిన తుఫాన్ వర్షాలు కూడా పెద్దగా లాభం కలుగచేయలేదు చెరువులు కుంటల్లో నీరు లేదు, పనులు దొరకక వ్యవసాయ కార్మికులు నాగార్జునసాగర్ ప్రాంతం, గుంటూరు జిల్లాకు వలస పోతున్నారు.

జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు, కానసన్నద్ధులు జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి పెద్దఎత్తున సహాయక చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి

జిల్లా కలెక్టర్ కూడా కరువు పరిస్థితులపై ప్రభుత్వానికి వివేదిక పంపారు.

ముఖ్యమంత్రికి శ్రీ రామశర్మ విజ్ఞప్తి

కానన సభ్యులు శ్రీ పి. రామశర్మ గత మంగళవారంనాడు ముఖ్యమంత్రిని కలుసుకొని జిల్లాలో నెలకొని వున్న పరిస్థితులను వివరించారు జిల్లాను కరువుప్రాంతంగా వెంటనే ప్రభుత్వం ప్రకటించి సహాయక చర్యలను చేపట్టాలని కోరారు.

దేవరకొండ తాలూకాలో దిండి ప్రాజెక్టు క్రింద గల 16 గ్రామాలు మినహా అంతటా పెద్ద పంటలు, పత్తి, జొన్న పూర్తిగా దెబ్బతిని 25 శాతం పంటకూడా రాని పరిస్థితి ఏర్పడినట్లు చెప్పారు.

రైతాంగానికి సహాయంగా కిస్తులను మాఫీ చేయాలని, తక్కావీ అకాయిలను, సహకార సంఘాలు అప్పులు వసూళ్ళను వాయిదా వేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. మంచినీటి బావుల తవ్వకం, రోడ్డులు, చెరువుల మరమత్తు కార్యక్రమాలను చేపట్టాలని నూచించారు.

బట్టలపై గరిష్ట అమ్మకం రేట్లుముద్రించాలని విజ్ఞప్తి

ప్రొద్దుటూరు, నవంబరు 15

మిల్లు బట్టలపై మిల్లు రేటు, ఎక్సైజ్ సుంకంతోపాటు గరిష్ట చిల్లర అమ్మకం ధరను కూడా ముద్రించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8వ తేదీన ఇక్కడ బట్టల దోకాణాదారులు, చిల్లర అమ్మకం దారులు అంగళ్ళను కట్టివేసి తమ తమ సంఘ ప్రాంగణాలతో ప్రదర్శన జరిపారు.

ప్రదర్శనలో దాదాపు 15 వందల మంది పాల్గొన్నారు.

ప్రదర్శన అనంతరం ఒక ప్రతినిధి వర్గం జాయింట్ కలెక్టర్‌కు కలుసుకొని మెమొరాండాన్ని సమర్పించింది.

మెమొరాండంలోని అంశాలను పై అధికారులకు తెలియచేస్తానని జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చారు.

75 గజాలు మించిన ఇళ్ళస్థలాలకు మార్కెట్ రేటు వసూలు

విజయవాడలో పట్టాల పంపిణీలో ప్రభుత్వ విధానం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, నవంబరు 14

విజయవాడలో నాలుగు పేటలకు పంపిణీ చేసిన పట్టాలను న్యాయశాఖ మంత్రి శ్రీ ఆవిన్ షా నేడిక్కడ పంపిణీ చేశారు.

బాబర్ వర్కు ప్రాంతానికి చెందిన 38 కుమ్మరివెలివు ప్రాంతానికి చెందిన 16, భీమువిహారి పేటకు చెందిన 450, శ్రమ రాంభపురంకు చెందిన 235 పట్టాలను పంపిణీ చేశారు.

జిల్లా కలెక్టరు శ్రీ పి. యస్ రావు సభకు అధ్యక్షత వహించారు. ప్రతి కుటుంబానికి 75 చదరపు గజాలు యిస్తున్నట్లు అంతకు మించిస్థలం కలిగినవారు మార్కెట్ రేటు ప్రకారం చెల్లించాలని ప్రకటించారు, చెల్లించలేనివారు అ స్థలాన్ని ప్రభుత్వానికి అప్పగించవచ్చన్నారు.

మాదవరం, చిట్టినగర్ ప్రాంతాల పట్టాలను నెలలోగా మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు జానన సభ్యుడు శ్రీ డి రామారావు సభలో ప్రసంగించారు, డి. ఆర్. ఓ. శ్రీ ప్రియుర్నివి దాస్ స్వాగతం చెప్పారు. నగర కలెక్టర్ కుమారి తుమ్మలా రాధమన్ వందన సమర్పణ చేశారు.

నేడు మంజూరు చేసిన పట్టాలలో నిబంధనల ప్రకారం పట్టాలు పొందినవారు వచ్చే సంవత్సరాలలోగా దానిని విక్రయించటానికి హక్కు లేదు. అయితే పట్టాలను పర్లాంగుల రోడ్డు నిర్మించి, ముడుగు కాలవ కాట్టు పెట్టి యిళ్ళ నిర్మాణం చేసుకొనటానికి వీలు కల్పించ జరిగింది. 75 గజాల వరకు చదరపు గజాలకి రూపాయి చొప్పున రేటు నిర్ణయించారు. అంతకుమించి ఎక్కువ స్థలం గలవారికి అయా ప్రాంతం ప్రకారం రేటు నిర్ణయించారు. ఉదాహరణకు భవానీపురంలో గజంరేటు రు. 55 గా నిర్ణయించారు.

శ్రమదానంతో రోడ్డు నిర్మాణం

నిమకొండ, నవంబరు 15

నిమకొండ తాలూకా వేల్పూరుగ్రామంలో గ్రామ యువజన, విద్యార్థి సమాఖ్యల ఆధ్వర్యాన అన్ని రాజకీయ పార్టీలు కలిసి ఐక్యంగా పోలేరమ్మ గుడినుండి 6 కి.మీ. రోడ్డు నిర్మించి, ముడుగు కాలవ శ్రమదానం ద్వారా బాగుచేశారు. ఈ కార్యక్రమం వారం రోజులపాటు నిర్వహించబడింది.

రోడ్డు బాగుచేయకముందు గ్రామంలోకి వాహనాలు పోవడానికి వీల్లేకుండా వుండేది

ఈ కార్యక్రమానికి శ్రీ సూరాబత్తుని వెంకటేశ్వర్లు, శ్రీ గుత్తా దినకోటేశ్వరరావు, శ్రీ నాదెండ్ల రాములు నాయకత్వం వహించారు.

పటేల్, పాల్కీవాలా డైరెక్టర్‌లుగా ఉన్నకంపెనీలచే కాంగ్రెస్‌కు విరాళాలు

రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యుల వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 14

కాంగ్రెసు సావనీర్లకు ఆక్షరూపాయలకు పైగా అడ్వర్‌టైజ్‌మెంటులు వేసిన దన్నిచ్చిన కంపెనీలకు డైరెక్టర్‌లుగా కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ హెచ్. యం. పటేల్ అమెరికాలోని భారత రాయబారి శ్రీ పాల్కీవాలా ఉన్నారు.

రాజ్యసభలో కమ్యూనిస్టుపక్ష సభ్యులు శ్రీ ఇంద్రజీత్‌గుప్తా వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీయుతులు ఇంద్రజీత్ గుప్తా, మహావీర్ త్యాగి, రాహులకు మంత్రి తెలిపారు.

కంపెనీల నుండి పూర్తి సమాచారం సేకరించిన తర్వాత సభ ముందుంచుతామని శ్రీయుతులు ఇంద్రజీత్ గుప్తా, మహావీర్ త్యాగి, రాహులకు మంత్రి తెలిపారు.

చిన్న మొత్తాలు చెల్లించిన కంపెనీలపై ప్రాసిక్యూషన్ జరపడం మంచిదా కాదా అన్న విషయమై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవలసి ఉందన్నారు. మొత్తం మీద ఆక్షరు పైగా చెల్లించిన కంపెనీలపై దర్యాప్తు జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ ప్రకారం 202 కంపెనీలకు షోకాజ్ నోటీసు విడుదలయింది కంపెనీ చట్టం 273 సెక్షన్‌ను ఎందుకు ఉల్లంఘించ కూడదు అని శ్రీ శాంతిభూషణ్ దాయిని తెలపవలసిందిగా ఆ నోటీసులో కోరారు. ఆ చెల్లింపు చేసేందుకు దారితీసిన పరిస్థితులగురించి వివరాలు పొందిన తర్వాతనే తర్వ తీసుకోవాలో నిర్ణయిస్తామన్నారు.

ఎ. ఐ. సి. సి. సావనీర్‌కు ఆక్షర రూపాయలకు మించి అడ్వర్‌టైజ్‌మెంట్ యిచ్చిన కంపెనీలకు డైరెక్టర్‌లుగా ఉన్న పాల్కీవాలా, (అమెరికాలో భారత రాయబారి) కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ హెచ్ ఎం పటేల్‌కు షోకాజ్ నోటీసులు పంపారా? అని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఇంద్రజీత్ గుప్తా ప్రశ్నించారు.

ఈ నోటీసులు కంపెనీల పేరిట పంపాలుగానీ డైరెక్టర్‌లకు కాదని శ్రీ శాంతిభూషణ్ సమాధానమిచ్చారు శ్రీ గుప్తా చెప్పిన వ్యక్తుల పేర్లకు సంబంధించి వారు ఎన్నో కంపెనీలకు డైరెక్టర్‌లని చెప్పే స్థితిలో లేనన్నారు.

గ్రామీణ,పట్టణప్రాంతాల్లో ఒకే ధరల విధానం

న్యూఢిల్లీ, నవంబరు 14

దేశంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు విరివిగా ఉపయోగించే వస్తువుల ధరలు ఒకే విధంగా వుండేటట్లు చూసే పద్ధతిని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఈ విషయాన్ని రాజ్యసభలో వాణిజ్య శాఖమంత్రి శ్రీ మోహన్ ధారియా ప్రకటిస్తూ చక్కెర ధర గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఒకే విధంగా వుండాలని ప్రభుత్వం యిప్పటికే నిర్ణయం తీసుకున్నదన్నారు

దేశంలో ఇటీవల ధరల పెరుగుదలపై చర్చకు సమాధానమిస్తూ ప్రణాళిక మంత్రిత్వ శాఖతో సంప్రదించి ప్రజలు వినియోగించే వస్తువులను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేసి, సంపత్తి చేసేందుకు ఒక పథకాన్ని రూపొందించిందని శ్రీ ధారియా పేర్కొన్నారు.

ఈ వస్తువులలో వస్త్రాలు, వంట నూనెలు, చక్కెర, ఇంధనం, కంట్రోలు వస్తువు మొదలైనవి వున్నాయని, యీ పథకాన్ని మంత్రివర్గ నిర్ణయానికి సమర్పించడం జరుగుతుందని తెలిపారు

జనతాపార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ధరలు అదుపు చేసేందుకు అన్ని విధాల కృషి చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యల వలన ధరల పెరుగుదలను నిరోధించడం జరిగిందని, వాస్తవానికి ధరలు తగ్గుదల కూడా ప్రారంభమైందని అన్నారు.

ఎక్కువ ఉత్పత్తి చేసేందుకు ప్రోత్సాహకంగా ఉపకరణాల ధరలను తగ్గించడంతో పాటు ఉత్పత్తి దారులకు గిట్టుబాటుధర లభించే విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్న దన్నారు.

ఎరువులు, క్రిమి సంహారక మందులపై ఎక్సైజ్ సుంకాన్ని రానున్న మూడు సంవత్సరాలలో పూర్తిగా రద్దు చేసి ప్రతిపాదన కూడా ప్రభుత్వం త్వరలో పరిశీలిస్తుందన్నారు.

ప్రభుత్వ ధరల విధాన ముఖ్యాంశాలు: ద్రవ్య బలమున్నవి అదుపు చేయడం, కొరతగా వున్న వస్తువుల దిగుమతికి సరళంగా ఏర్పాట్లు చేయడం, సంపత్తి వ్యవస్థను పటిష్టపరచడం చేయడం, విత్తదాదులు లాభార్జనపరులపై తీవ్రమైన ఆంక్షలు విధించడం పెంచిన ఉత్పత్తికిగాను రైతులకు ప్రోత్సాహ ధర చెల్లించడం అని వివరించారు.

ధరలకు సంబంధించి జనతా ప్రభుత్వం ఎదుర్కొంటున్న సమస్యలు కాంగ్రెసు ప్రభుత్వ వారసత్వం మాత్రమే అన్నారు

ఉదాహరణకు1976-77లో ద్రవ్యబలా మణి28 శాతం పెరుగగా మొత్తం జాతీయ ఉత్పత్తి రెండుశాతం మాత్రమే పెరిగిందని తెలిపారు.

ఎమర్జెన్సీలో అనేక నిర్బంధ చర్యలను తీసుకున్నప్పటికి 1976 77లో ధరలు 12 శాతం పెరిగాయని, సస్యదాన్యాల ఉత్పత్తి నించి బోయిందని, వస్త్ర, వంటనూనెగింజల ఉత్పత్తి తగ్గిపోయిందని అన్నారు.

ద్రవ్యోల్బణం తగ్గినందువల్ల ధరలు తగ్గాయని, 1977మార్చిలో బదుశాతంవున్న ద్రవ్యోల్బణం అక్టోబర్ నాటికి నాలుగు శాతానికి తగ్గిందని అన్నారు

ఈ సంవత్సరం ఎప్రిల్ - అక్టోబరులో మధ్య టోకు ధరల సూచిక 1.3 శాతం మాత్రమే పెరిగిందని, గత సంవత్సరం యిదేకాలంలో యీ పెరుగుదల 9 శాతం వున్నదని తెలిపారు.

వివిధమయ వస్తువుల వర్గీకరణకు సంబంధించిన పరుత్వ హ్యూహం ఉపాధి కల్పించడం పెద్దయెత్తున ఉత్పత్తి చేయడంగా వుంటుందన్నారు నిత్యావసరాలుకూడగాయలు పెద్దయెత్తున నందించడంకు వ్యవసాయ మంత్రిత్వశాఖ కూడ ప్రోత్సాహాలు కల్పిస్తున్నదన్నారు

ఈ తర్వాత కాంగ్రెసు సభ్యులు శ్రీ ప్రకాశ్‌వీర్‌శాస్త్రి ప్రారంభించారు

తర్వాత కాంగ్రెసు సభ్యులు శ్రీ శంకర్ హోష్ పాల్గొంటూ వాణిజ్య మంత్రిత్వశాఖ కేవలం హెచ్చరికలు చేసే శాఖగా కాక, అమలు పరిచే శాఖగా పని చేసేటట్లు చూడాలని కోరారు

తమిళనాడులో భారీ వర్షాలవల్ల 75 మంది మృతి

మద్రాసు, నవంబరు 14

తంజావూరు జిల్లాలో తుపాను తీవ్రంగా నష్టపోయిన నాగపట్టంలోను, మరో మూడు జిల్లాల్లో భారీ వర్షాలవల్ల 75 మంది మరణించారని తమిళనాడు ప్రభుత్వ సచివాలయ కార్యదర్శి శ్రీ వి. కార్తికేయన్ నేడిక్కడ వెల్లడించారు.

తుపాను అనంతర పరిస్థితిపై సచివాలయంలో ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి సమావేశానంతరం ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ, నాగపట్టంలో 32 మంది, మన్నార్గుడిలో ముగ్గురు, కుంభకోణంలో ఒకరు, ముధురై జిల్లాలో 31 మంది, చెంగల్‌పట్, కోయంబత్తూరు జిల్లాల్లో నలుగురు చొప్పున మృతి చెందారని తెలిపారు.

నష్టాలలో 3 వేల హెక్టాల్లు వత్తు కొట్టాయి లో 1500 హెక్టాల్లు వరదనీటిలో మునిగిపోయాయి, కాగా, నాగపట్నంలో ఇళ్ళకు నష్టం సంభవించినట్లు ఎటువంటి సమాచారం అందలేదని, అయితే తంజావూరు జిల్లాలో 7400 ఇళ్ళు దెబ్బ తిన్నాయని ఆయన తెలిపారు.

తమిళనాడు కోస్తాకు మరో తుపాను ప్రమాదం ముంచు కొస్తున్నందున ప్రభుత్వం ముందుగానే చర్యలు చేపట్టిందని, వరదల వల్ల 22 గ్రామాలు దెబ్బతిన్నాయని పుదుక్కోట్టాయ్ జిల్లాలో సర్వే జరపడానికి ఒక హెలికాప్టర్‌ను యిస్తున్నట్లే ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన వెల్లడించారు.

నాగపట్నం ప్రాంతంలో సహాయ కార్యక్రమాలకు తంజావూరు జిల్లా కలెక్టర్ నాయకత్వం వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.

బస్సు నదిలోపడి 4 గురు మృతి

ఉప్పొంగుతున్న పాలార్ నదిలో ఒక ప్రయివేటు బస్సు నదిలోపడిన పరిణామం మహిళలతో సహా నలుగురు మరణించారు మరో 40 మంది గాయపడ్డారు.

ఈ బస్సు అరవై మంది తిరుత్తణికి వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది.

కేంద్రసాయానికై విజ్ఞప్తి

రాష్ట్రంలో తుపానుకు గురైన ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలకు తక్షణమే కేంద్రం సాయం అందించాలని తమిళనాడు జనతాపార్టీ యూనిట్ ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్‌కు పంపిన టెలిగ్రాంలో కోరింది.

డి. యం. కె. విరాళం

తమిళనాడులో తుపానుబాధితులకు సహాయ కార్యక్రమాల నిమిత్తం డి యం. కె. రు. 25 వేలు విరాళంగా యిచ్చింది

కొచ్చిన్ చేరుకున్న 13 మంది గల్లంతైన మత్స్యకారులు

కోటకోడ్ వద్ద సముద్రంలో చేపలవేటకు దానికెళ్ళి తప్పిపోయిన 100 మందికి పైగా మత్స్యకారులలో 13 మంది నేడు అరబ్ నౌకలో కొచ్చిన్ చేరుకున్నారు.

అనంతరం వారు రైలులో కాలికట్‌కు బయలుదేరి వెళ్ళారు.

తప్పిపోయిన మరో 14 మందిని తమ నౌక రక్షించినట్లు ధృవీకరించని సమాచారం వల్ల తెలుస్తున్నది.

తుపానులో చిక్కుకున్న 4 నాటు పడవలు, 11 మంది మత్స్యకారులు తన్నూరు బజార్ తీరాలకు చేరుకున్నట్లు రేవు అధికారి తెలిపారు. అయితే ఒక యాంత్రిక బోటు, 25, 30 మందితో వున్న మరో 7 నాటు పడవలకూడ యింకా తెలియలేదని ఆయన అన్నారు.

మట్టిపెళ్ళ విరిగి పడి 9 మంది మృతి

కూనూరు మండి 2 కిలోమీటర్ల దూర ముల్‌గాల గ్రామాన శనివారంపై ఆకస్మికంగా మట్టిపెళ్ళ విరిగిపడిన పరిణామంగా 9 మంది మరణించారు.

రైల్వే ప్రమాదాల తగ్గుదలకు కృషిచేస్తానని రైల్వేమంత్రి హామీ

న్యూఢిల్లీ, నవంబరు 14

రైలు ప్రమాదాలను తగ్గించేందుకు అన్ని విధాల కృషి చేస్తామని రైల్వేమంత్రి శ్రీ మధుదండవతే నేడు రాజ్యసభలో హామీ యిచ్చారు.

నార్తర్న్ రైల్వేలో పరాయ్ గోపాల్ పాగ్ స్టేషన్ లెవెల్‌క్రాసింగ్ వద్ద రాయిబరేలి, అలహాబాదు ఎక్సప్రెస్‌లో ఆగస్టు 28న జరిగిన రైలు ప్రమాదం. అక్టోబరు 10న న్యూఢిల్లీ స్టేషన్‌వద్ద హౌరా - అమృతసర్ దీర్ఘ ఎక్స్‌ప్రెస్, గూడ్సు రైలు ఢీ కొట్టుకున్నందువల్ల జరిగిన రెండు తీవ్రప్రమాదాలపైన మంత్రి ప్రకటన చేస్తూ పై హామీ యిచ్చారు.

మంత్రి ప్రకటన చదివిన వెంటనే, ప్రతిపక్ష సభ్యులు ఆ ప్రమాదాలపై పూర్తిగా చర్చజరగాలని ఒక్కసారిగా డిమాండ్ చేశారు.

ఆ ప్రమాదాలలో చనిపోయినట్లు మంత్రి యిచ్చిన ప్రయాణీకుల సంఖ్య జానసంబంధాలని, యింకా ఎక్కువ మంది చనిపోయారని వారు తెలిపారు.

మంత్రి దండవతే రాజీనామా యివ్వాలని కొందరు కాంగ్రెసు సభ్యులు కోరారు

గత రైల్వే ప్రమాదం జరిగినప్పుడు శ్రీ శ్రీ. లాల్‌బహదూర్‌శాస్త్రి రాజీనామాచేశారని, ఆ విధంగానే యిప్పుడు కూడా మంత్రి రాజీనామా చెయ్యాలని డిమాండు చేశారు.

జనతా ప్రభుత్వం అధికార స్వీకారం చేసిన తర్వాత జరిగిన అన్ని రైలుప్రమాదాలపై పూర్తిచర్చకు తాను సిద్ధంగావున్నానని, ప్రమాదాలలో చనిపోయిన వారి సంఖ్య తాను తప్పు చెప్పలేదని ఆయన అన్నారు'

మంత్రి రాజీనామా చెయ్యాలనికాంగ్రెసు సభ్యులు చేసిన డిమాండు పై సమాధానం చెబుతూ, వారి అభిప్రాయాలు ఏమిటో తనకు తెలుసునని వ్యంగ్యంగా అన్నారు.

తమ్మిన్న మీదట, తాను రాజీనామా చెయ్యవలసివస్తే, ఒక్క నిమిషం కూడా ఆలస్యం వుండదని చెప్పారు.

ఆగస్టు 28న సహారన్‌పూర్ - లక్నో-అలహాబాద్ ఎక్స్‌ప్రెస్ పరాయ్ గోపాల్, పాగ్ స్టేషన్ వద్దకావలా వున్న లెవెల్‌క్రాసింగ్ సమీపంలో మూడుబస్సులు ఢీకొనడం గుర్తుకుందని మంత్రి తన ప్రకటనలో తెలిపారు.

ఆ బస్సులను టార్పాలిన్‌తో తిప్పుకున్నారని, అందులో 21 సర్లు, 3 సర్లకాపాలు 23 మంది ప్రయాణీకులను తీసుకు వెడుతోందని చెప్పారు.

పరిశీలనగా ఆ ప్రమాదంలో 18 మంది మరణించారని, నలుగురు గాయపడ్డారని, వారిలో ముగ్గురికి ప్రమాదకరమైన గాయాలు తగిలాయని చెప్పారు.

అక్టోబరు 10న జరిగిన రెండవ ప్రమాదములో 57 మంది ప్రాణాలు కోల్పోయారని, 100 మంది గాయపడగా, వారిలో 47 మందికి ప్రమాదకరమైన గాయాలు తగిలాయని చెప్పారు.

రెండు ప్రమాదాల సందర్భంగా, వెంటనే రక్షణ చర్యలు తీసుకున్నామని, క్షతగాత్రులకు తక్షణ వైద్య సదుపాయం ఏర్పాటు చేసినట్లు, మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించామని చెప్పారు.

రెండు ప్రమాదాలలోను, రైల్వే సిబ్బంది తమ విధి నిర్వహణలో ఎవరూ అలసట కారణమని శాస్త్రీయ విచారణలో అయిన పడిందని తెలిపారు.

రైళ్ళ నిర్వహణలో ప్రస్తుతం అమలులో వున్న రక్షణ చర్యలపై సమీక్ష జరిపేందుకు తోనల్ భద్రతా సూపర్నెంటుల, చీఫ్ ఆపరేషన్ సూపర్నెంటుల సమావేశాలు తర్వాత జరిపామని చెప్పారు సమస్యను వివరంగా చర్చించి, అక్టోబరు24 మంది దేశ వ్యాప్తిత చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

జైలులో దుర్భర పరిస్థితులపై రాజమాతల ఫిర్యాదు

న్యూఢిల్లీ, నవంబరు 14

దేశంలో ప్రముఖమైన జైపూర్, గ్వాలియర్ సంస్థానాల "రాజమాతలు" శ్రీమతి గాయత్రీదేవి, శ్రీమతి విజయ రాజెసింధియాలు షా కమిషన్ ముందు సాక్ష్యం చెబుతూ తమకు, తమ కుటుంబాలకు వ్యతిరేకంగా ఎమర్జెన్సీలో జరిగిన రాజకీయ పగ సాధింపు చర్యలను వివరించారు.

క్రిక్కిరిసిన కమిషన్ ఛాంబర్‌లో యిద్దరు రాజమాతలు సాక్ష్యంచెబుతూ ఢిల్లీలో తాము అనేక నెలలు గడిపిన టిహార్ జైలులో హృదయ విదారక పరిస్థితులు గురించి వారు ఫిర్యాదు చేశారు తమ ఆరోగ్యం సరిగా లేకపోయినప్పటికి తమ

సాగర్ కాల్వనీరువల్లఖమ్మంజిల్లాలో మూడున్నర లక్షల ఎకరాలు సాగు

ఖమ్మం పాడిపరిశ్రమ కేంద్రానికి ప్రారంభోత్సవంచేస్తూ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వెల్లడి

ఖమ్మం, నవంబరు 14

నాగార్జునసాగర్ కాల్వల నీటి వలన ఖమ్మం జిల్లాలో 3 1/2 లక్షల ఎకరాలు సాగర్‌కి వస్తు ఉజరు, క్రమేణ ప్రాంతాల్లో రైతులకు పాడిపరిశ్రమ, కోళ్ళ పరిశ్రమ వంటి ఆనుబంధ పరిశ్రమలద్వారా ఎక్కువ ప్రయోజనం పొందగలరు జారని ముఖ్య మంత్రి శ్రీ వెంగళరావు పేర్కొన్నారు.

రు. 51 లక్షల వ్యయంతో నిర్మించిన పాడిపరిశ్రమ కేంద్రానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ కేంద్రంలో రోజుకు 12 వేల లీటర్లపాలు నిల్వచేయడానికి అవకాశముంది.

కిన్నెరసాని నదిపై వంతెనకు శంకుస్థాపన

పినపాక గ్రామంవద్ద కిన్నెరసాని నదిపై నిర్మించనున్న వంతెనకు ముఖ్య మంత్రి శంకుస్థాపనచేశారు.

240కిలోమీటర్ల పొడవుగలఈవంతెనకు నిర్మాణ వ్యయం రు. 20 లక్షలు అవుతుందని అంచనా వేయబడింది. మనుగూరు బొగ్గు గనులనుండి బొగ్గు రవాణాకు ఈ వంతెన ఎంతో ఉపయోగ పడుతుంది.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ క్రమేణా, నెయ్యి, వెన్న లాంటి యితర పాల ఉత్పత్తి ఆశోకుడు స్వతస్సిద్ధమైన పాలు ప్రజలకు అభ్యంగం వుండగలవన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

పశు సంవర్ధక శాఖ మంత్రి శ్రీ జి. రాజారాం సభకు అధ్యక్షత వహిస్తూ పాడి పరిశ్రమ, కోళ్ళ పరిశ్రమవల్ల పన్నకారు, మధ్య తరగతి రైతులు తగినంతగా లాభం పొందడానికి వీలుంటుందని పేర్కొన్నారు.

అంతకుముందు రాష్ట్ర పాడిపరిశ్రమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఏ. వి. రత్నం పాడిపరిశ్రమపై విపరీత సమర్పించారు. ఖమ్మంజిల్లా డైరెక్టర్ శ్రీ రహమాన్ కూడా మాట్లాడారు. చీఫ్‌సివిల్ ఇంజనీరు శ్రీ రామకృష్ణ వందన సమర్పణ చేశారు.

పంచాయతీరాజ్ అసోసియేషన్ భవనానికి శంకుస్థాపన

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు రు. 15 వేలు విరాళంతో నిర్మించే పంచాయతీరాజ్ ఇంజనీయర్ సర్వీసెస్ అసోసియేషన్ భవనానికి బుధవారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికైన జిల్లా పరిషత్ కార్యవర్గం 1978 మే 1 నుండి పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని చట్టాన్ని సవరించిన [illegible] ప్రత్యేకాధికారుల పాలన నిర్వహించడానికి అవకాశముందని తెలిపారు

ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా యూనియన్ల అధ్యక్షులు శ్రీయం. సూర్యనారాయణ, శ్రీ. యన్. గౌడ్‌లు ముఖ్యమంత్రికి మెమొరాండాలు సమర్పించారు.

ముఖ్యమంత్రి ఆ భవనానికి సహాయపడి

గిరిజనులపై [illegible] ఎస్ ఇన్‌స్పెక్టర్ దౌర్జన్యం

నవంబరు కావలి, 12

ఉదయగిరి రైల్వేగేటు పక్కన పోలీసు స్టేషన్ ప్రత్యేక స్థలంలో అల్లు చేసుకొని నివసిస్తున్న ఎరుకుల కులానికి చెందిన శ్రీ అన్న వెంకటరత్నం, ఆయన కుమారుడు [illegible] ఆ స్థలం నుండి బలవంతంగా తొలగించి వేయించడానికి [illegible] ఎస్ ఇన్‌స్పెక్టర్ జరిపిన ఈ దౌర్జన్యం [illegible] టెలిగ్రాములు ద్వారా, ఫోనుల ద్వారా ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టరు పోలీసు సూపరింటెండెంటును తమకు రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా విచారణ జరిపించాలని కోరారని [illegible] తాలూకా కమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ పి. వి. సుబ్బారావు తెలియజేశారు.

కమ్యూనిస్టు, మార్క్సిస్టు కుటుంబాల ఖండన

[illegible] గల సమస్యను అందుకు [illegible] అధికారులు ఎదుర్కొనడానికి [illegible] పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ దౌర్జన్యం [illegible] గిరిజనులకు అన్యాయం చేయడం [illegible] అని తాలూకా కమ్యూనిస్టు సమితి [illegible] శ్రీ ఆర్. మందరరావు ఈ [illegible] కమ్యూనిస్టు పార్టీకి చెందిన శ్రీ వి. శివాజీ [illegible] ఒక ప్రకటనలో ఖండించారు [illegible] విధంగా ప్రవర్తించిన సబ్ ఇన్‌స్పెక్టర్ [illegible] ఆ స్థలం నుండి బలవంతంగా తొలగించి వేయడానికి [illegible] ఎస్ ఇన్‌స్పెక్టర్ ఈగిడిజనుమమీదకు [illegible] జరిగింది

[illegible] ఎస్ ఇన్‌స్పెక్టర్ జరిపిన ఈ దౌర్జన్యం [illegible] టెలిగ్రాములు ద్వారా, ఫోనుల ద్వారా ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టరు పోలీసు సూపరింటెండెంటును తమకు రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా విచారణ జరిపించాలని కోరారని [illegible] తాలూకా కమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ పి. వి. సుబ్బారావు తెలియజేశారు.

రాష్ట్రపతి ఎన్నికను సవాలు చేస్తూ పిటిషన్ సుప్రీం కోర్టుకు సమర్పణ

న్యూఢిల్లీ, నవంబరు 15

ఈ సంవత్సరం ఆగస్టు నెలలో జరిగిన భారత రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి ఎన్నికను సవాలు చేస్తూ దాఖలు చేసిన రెండు పిటిషన్లు బుధవారం న్యాయమూర్తుల సుప్రీం కోర్టు బెంచికి విచారణకు విన్నవించబడ్డాయి.

న్యాయమూర్తులు శ్రీ ఏ. యన్. భగవతి, శ్రీ డి. ఎ. దేశాయ్ పున్నవి దివిన బెంచి ప్రాథమిక విచారణ జరుపుతుంది. అయితే పిటిషనర్లలో ఒకరైన సుప్రీం కోర్టు అడ్వకేటు శ్రీ భగవతీ లాల్ పాహా 39 వ రాజ్యాంగ సవరణ చట్టం రాజ్యాంగ రీత్యా ఎంతవరకు చెల్లుతుందన్న అంశాన్ని కూడా సుప్రీం కోర్టు బెంచ వద్దకు తెచ్చిందని తన ఎన్నికల పిటిషన్‌లో యీ అంశాన్ని కూడా జేర్చాలని కోరుతూ మరొక పిటిషన్ సమర్పించారు.

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలు సంబంధించిన చట్టాన్ని పి కోర్టులోను సవాలు చెయ్యవలదని 39 వ రాజ్యాంగ సవరణ చట్టం తెలియ చేస్తోంది.

రాష్ట్రపతి ఎన్నిక, రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి ఎన్నికల చట్టం ప్రకారం జరిగింది.

భగత్ దయాళ్ శర్మ రాజీనామా

లోక్‌సభ సభ్యత్వానికి

న్యూఢిల్లీ, నవంబరు 15

లోకసభ సభ్యత్వానికి శ్రీ భగత్ దయాళ్ శర్మ రాజీనామా చేశారు.

లోకసభ స్పీకర్ శ్రీ హెగ్డే నిన్న ఈ విషయాన్ని సభలో తెలియజేస్తూ, శ్రీ శర్మ రాజీనామాను అంగీకరించినట్లు తెలిపారు.

గత మార్చిలో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో హర్యానా లోని కర్నాల్ నియోజకవర్గం నుండి శ్రీ శర్మ ఎన్నికై అయ్యారు.

అనంతపురంజిల్లాలో రు. 25వేలు పార్టీనిధి వసూలుకు నిర్ణయం

జిల్లా కమ్యూనిస్టు సమితిచే

అనంతపురం, నవంబర్ 14

రు. 25 వేలు పార్టీనిధి వసూలు చేయాలని ఈనెల 4 5తేదీల్లో జరిగిన అనంతపురం జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం నిర్ణయించింది.

సమావేశానికి శ్రీమతి పార్వతమ్మ, శ్రీ సాయిబాబ్, శ్రీ తిమ్మప్ప అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు.

రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ వి. శ, ఆదినారాయణరెడ్డి, జాతీయ కౌన్సిల్ రాష్ట్ర సమితి నిర్ణయాలపై నివేదిక ఇచ్చారు. జిల్లాలో పార్టీ కార్యకలాపాలపై శ్రీ బి. సత్యశివన్ నివేదిక ఇచ్చారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి మహాసభను కాడిపత్రి తాలూకాలో జరపాలని డిసెంబర్ ఆఖరుకు కాకుండా కాలూకాల మహాసభలను పూర్తిచెయ్యాలని ఈ సందర్భంగా 48 గ్రామాల్లో బహిరంగసభలు జరపాలని, ఇంకా కొన్ని నిర్ణయాలను సమావేశం చేసింది.

భద్రతా ఆర్డినెన్సుపై షేక్ అబ్దుల్లాకు చావన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 14

డిటెన్షన్‌కు, నిర్బంధాలను నిషేధించడానికి ప్రభుత్వానికి పరిమితిలేని అధికారాన్నిచ్చే జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్సును గురించి పునఃపరిశీలన జరపాలని ముఖ్యమంత్రి శ్రీ షేక్ అబ్దుల్లాకు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకులు శ్రీ వై. బి. చావన్ నేడు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ జనరల్‌బాడీ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ సాంప్రదాయకంగా స్వాతంత్ర్య సమరయోధుడైన శ్రీ అబ్దుల్లా దీనిని గురించి మరొకసారి ఆలోచించి వుండాల్సిందని అన్నారు.

ఈ ఆర్డినెన్సును గురించి డా॥ కరణ్ సింగ్ ఇటీవల చేసిన ప్రకటనను శ్రీ చావన్ ఖండిస్తూ, దేశంలో ప్రస్తుతమున్న దోరణిని శ్రీ అబ్దుల్లా అర్థం చేసుకొంటారని ఆశిస్తానని అన్నారు.

జనతాపార్టీ ప్రభుత్వం ఏర్పడి అనేక మాసాలు గడిచినా ఆర్థిక విధానా లేమిటో బయట పెట్టడంలో వివరమైందని ఆయన విమర్శించారు.

రాజ్యసభకు మాధ్యాకమిషన్ నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ, నవంబరు 15

1975 జనవరి 2 వ తేదీన జరిగిన పమస్తిపూర్ బాంబు ప్రేలుడు ఘటనపై విచారణ జరిపిన జస్టిస్ కె. కె. మాధ్యూ నాయకత్వానగల ఏక సభ్య కమిషన్ నివేదికను ప్రభుత్వం నిన్న రాజ్యసభ ముందుంచింది. ఈ ఘటనలో అప్పటి రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా మరణించిన విషయం పాఠకులకు విదితమే.

హోంశాఖ స్టేటుమంత్రి శ్రీ దరికేశ్వర్ మింజల్ నివేదికను సభముందుంచుతూ నివేదికలోని కొన్ని అంశాలపట్ల ప్రభుత్వం ఏకీభవిస్తుందని అయితే మరి కొన్ని అంశాలతో ఏకీభవించడం లేదని అన్నారు.

హంజూరాబాద్ తాలూకాలో కరువు పనులకై విజ్ఞప్తి

తాలూకా వ్యవసాయ కార్మిక సంఘంచే

కరీంనగర్, నవంబరు 15

కరీంనగర్‌జిల్లా హంజూరాబాద్ తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించి కరువు పనులు కల్పించవలసిందిగా తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ సర్వసభ్య సమావేశం ఒక తీర్మానంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

హంజూరాబాద్‌లో ఈనెల 6వ శ్రీ యం. పాలు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు డాక్టరు వెంకట రామారావు హాజరయి జాతీయ, అంతర్జాతీయ విషయాలను వివరించారు.

జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ జల్లా ప్రతాపరెడ్డి రెండేళ్ళ నుండి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం నడిపిన ఉద్యమ కార్యకలాపాలపై నివేదిక యిచ్చారు. శ్రీయుతులు యం. పాలు, రాజ మొగిలి, భూమయ్య తదితరులు చర్చల్లో పాల్గొన్నారు. అనంతరం నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు.

అనంతరం తాలూకా సంఘ అధ్యక్షులు శ్రీ జల్లా ప్రతాపరెడ్డి కార్యదర్శిగా శ్రీ యం. పాలు మరో 15 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

గిరిజనులకు రాజ్యాంగ రక్షణ కల్పించాలి

రాష్ట్ర సదస్సు తీర్మానం

హైదరాబాద్, నవంబరు 15

గిరిజనులకు రాజ్యాంగ రక్షణ కల్పించాలని రాష్ట్ర సదస్సు తీర్మానించింది.

ఆదివాసీ సేవా సంఘం ఆధ్వర్యంలో నిన్న జరిగిన రాష్ట్ర సదస్సు ఈ తీర్మానాన్ని ఆమోదించింది.

ఆదివాసీ సేవా సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. ఎస్. ఆర్. ఆంజనేయులు అధ్యక్షత వహించిన ఈ సదస్సులో ఆదివాసీ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. ఆర్. ఆంజనేయులు, ఆదివాసీ సేవా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ ఎ. ఎస్. ఆర్. ఆంజనేయులు, ఆదివాసీ సేవా సంఘం కార్యదర్శి

6వ ప్రణాళిక కాలంలో అదనంగా 2080 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి

విద్యుత్‌బోర్డు అధ్యక్షులు శ్రీ తాతారావు వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

దిగువసీలేరు, నవంబరు 15

అరవ పంచవర్ష ప్రణాళికలో అదనంగా 2080 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయగలమని విద్యుత్‌బోర్డు అధ్యక్షులు శ్రీ ఎస్. తాతారావు మొన్న యిక్కడి తెలిపారు.

దిగువ సీలేరు 3 వ యూనిట్‌ను జాతికి అంకితంచేసే ఉత్సవంలో స్వాగతం పలుకుతూ శ్రీ తాతారావు 5 వ పంచవర్షప్రణాళికలో సాధించిన 1220 మెగావాట్ల ఉత్పత్తితో, మూడేండ్లలో వేయి మెగావాట్ల అదనపు ఉత్పత్తిని సాధించగల మనత మన రాష్ట్రానికి దక్కుతుందని ఆయన అన్నారు.

విజయవాడ తర్మల్ స్టేషన్ మొదటి యూనిట్ వచ్చే ఏడాది ప్రారంభంలో ఉత్పత్తి చేయడం మొదలిడుతుందనిఆయన తెలిపారు.

రామన్న మూడు, రాజగు నెలలో అదనముగా 335 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన ప్రారంభం కానున్నదని, ఒక నెలలో నాగార్జునసాగర్, కొత్తగూడెం జిల్లాలలో ౭ వ యూనిట్ ఒక్కొక్కటి 110 మెగావాట్ల ఉత్పత్తిని ప్రారంభించనున్నాయని ఆయన తెలిపారు.

హైడ్రో - కాంప్లెక్సు మొదటి రెండు యూనిట్లను, భారతదేశానికి విజయవైన మిత్ర దేశమైన పోలండ్ పోలియట్ యూనియన్ సరఫరా చేస్తుందని, ఈ 3 వ యూనిట్‌ను సోవియట్ సాంకేతిక నిపుణులతో బి. హెచ్. ఇ. యల్ వారు నిర్మించారని ఆయన వివరించారు.

సంతాపము

కార్యక్రమం ముగాక శ్రీ తాతారావు వక్తలవారితో మాట్లాడుతూ నేటి కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉత్సాహంగా వస్తూ లారీ ప్రమాదానికి గురైన లారీ మృతికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియచేశారు.

రాష్ట్ర ఎస్. ఎఫ్. ఐ. ఆఫీసు బేరర్లు

విజయవాడ నవంబరు 15

విజయవాడలో యిటీవల జరిగిన యస్. యస్. ఐ. రాష్ట్ర మహాసభ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నది

అధ్యక్షులుగా శ్రీ మహన్ మోహన్, ఉపాధ్యక్షులుగా శ్రీ వి. వి. రామయ్య, శ్రీ సుబ్బారావు, శ్రీ జి. అంజయ్య, కార్యదర్శిగా శ్రీ వి. ఉమామహేశ్వరరావు సహాయ కార్యదర్శులు శ్రీ వి. యస్. ప్రసాద్, శ్రీ జి. అశోక్‌లు ఎన్నికయ్యారు

పరిషత్ ఉన్నత పాఠశాల ప్రారంభోత్సవం

—పొలమూరులో

తిరుపతి నవంబరు 14

అఖిల భారత స్థాయిలో జరిగిన యస్. యస్. సి. పరీక్షలలో అంధులు మొక్కువ మంది యోగ్యత కాకపోవటానికి విద్యార్థులకు ఉన్న అవకాశాలను సూచ్యి సరిగా తెలియకపోవటం, తెలిసినా సరైన శిక్షణ లేకపోవటమే కారణమని పత్రికా గోష్ఠిలో కలెక్టరు శ్రీ జె. రాంబాబు యిక్కడి సమీప గ్రామమైన పొలమూరులో పరిషత్ ఉన్నత పాఠశాల పై అంతస్తు భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

రు 60 వేలు ఖర్చయిన ఈ భవన నిర్మాణానికి కీర్తి శేషులు శ్రీ కలిదిండి సుబ్బరాజు స్థానకర్తలు. శ్రీయుతులు కలిదిండి రంగరాజు, వెంకటరామరాజు, శివరామరాజు భీమరాజు రు 22 వేలు విరాళముగా, మిగతా సొమ్మును జిల్లా పరిషత్ వారిస్తారు,

సభకు శాసన సభ్యులు శ్రీ కలిదిండి విజయ నరసింహరాజు అధ్యక్షత వహించారు.

భవన నిర్మాణ సంరక్షకులు శ్రీ కలిదిండి వెంకటకృష్ణంరాజు స్వాగతం చెప్పారు,

మాజీమంత్రి శ్రీ నిహెచ్. వి. పి. మూర్తిరాజు గారుస్థల సంపీదన కృషికి ఈ పాఠశాలను కళాశాలగా రూపొందింపగలన్న ఆశాభావాన్ని వెల్లడించారు.

పంచాయితీ భవనానికి విరాళం

గ్రామంలో కొన్ని సంవత్సరాలుగ అసంపూర్తిగ నిలిచిపోయిన పంచాయితీ భవనానికి సభలో అన్నట్లకన్నుడు శ్రీయుతులు కలిదిండి వెంకట నరసింహరాజు కలిదిండి వీర వెంకట అప్పారావురాజు రూ 10 వేల రూపాయలు నగదును కలెక్టరుకు అందచేశారు.

అదే విధంగా మరో దాత శ్రీ అళ్ళ వెంకట్రావు రు 7 వేలను పాఠశాలలో అదనపు వసతి గృహానికి యిచ్చారు

పెనుమంట్ర సమితి మాజీ అధ్యక్షులు శ్రీ యం. బాపనాజు శ్రీ నరసింహమూర్తి డి ఇ ఓ శ్రీ కె కృష్ణమూర్తి శ్రీ డి శ్రీరామమూర్తి, శ్రీ పి. వెంకటరావు తదితరులు మాట్లాడారు.

గ్రామ సర్పంచ్ కలిదిండి రామమూర్తి రాజు వందన సమర్పణ చేశారు.

కలెక్టరు వెంట కొవ్వూరు ఆర్. డి వో శ్రీ టి మూర్తి, జిల్లా పంచాయితీ అధికారి శ్రీ యస్. సీతారామరావు, సమితి ప్రత్యేకాధికారి శ్రీ వి. కృష్ణమూర్తి తహసీల్దారు శ్రీ వెంకటరమణ, వి. డి. వో శ్రీ ఎన్. వి. యస్. సూర్యనారాయణమూర్తి, జిల్లా పరిషత్ ఎ ఇ. శ్రీ యస్ వెంకటేశ్వరరావు తదితరు అధికారులున్నారు.

పెనుమంట్ర సమితి గ్రామాభివృద్ధి సంఘ నూతన కార్యవర్గం

పెనుమంట్ర సమితి గ్రామాభివృద్ధి అధికారుల ఆఫీసుయేషన్ ఈ మధ్యన పెనుమంట్రలో సమావేశమై శ్రీ వి. పి. హెచ్. నరసింహారావు అధ్యక్షులుగాను శ్రీమతి వి. సీతామహాలక్ష్మి ఉపాధ్యక్షురాలుగాను శ్రీ జి. నీరన్నను సెక్రటరీగా ఎన్నుకొన్నారు. శ్రీయుతులు ఎ. వి. రామయ్య, యం. చెల్లారెడ్డి డి వెంకటరావు, యస్. యస్. కృష్ణమూర్తి కార్య నిర్వాహక సభ్యులుగా కూడా ఎన్నుకొనబడ్డారు

కుమారి ఉమాదేవి అభినందన సభ

కుమారి డి ఉమాదేవికి ఆంధ్ర విశ్వవిద్యాలయం జూలజీలో పి. హెచ్ డి పట్టా ప్రదానం చేసిన సందర్భంగా అభినందన సభ ఏర్పాటు చేయబడింది.

సభకు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం మాజీ ఉపాధ్యక్షులు డా॥ డి జగన్నాథరెడ్డి అధ్యక్షత వహిస్తూ అతి చిన్న వయస్సులో 2½ సంవత్సరాలలో పట్టాలతో కృషిచేసి పి. హెచ్. డి పొందినందుకు అభినందించారు.

కుమారి ఉమాదేవి కృషిని పర్యవేక్షించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం జూలజీ రీడర్ డా॥ శ్యామసుందరి ముఖ్యఅతిథిగా విచ్చేశారు.

శ్రీయుతులు శేతరి రామచంద్రరావు, వి యస్ ఆర్ ఆంజనేయులు డా॥ జి. బోసురాజు, పి హెచ్. సీతారామయ్య, శ్రీ మతి కాంతమ్మ, కళావర్ణ సత్యనారాయణరాజు, వేదుల సూరి తదితర వక్తలు కుమారి ఉమాదేవి వ్యక్తిత్వ విశేషాలను కొనియాడారు.

కుమారి ఉమాదేవి యిక్కడ స్థానిక వైద్యులయిన డా॥ డి. గోపాలకృష్ణమూర్తి, డా॥ డి. ఇందిరాదేవిల రెండవ కుమార్తె.

ఆలమూరు తాలూకాలో రు. 3 వేల నిధి

తాలూకా వ్యవసాయ కార్మికసంఘ కార్యవర్గ నిర్ణయం

పండితపేట నవంబరు 14

ఆలమూరు తాలూకాలో రు 3 వేల నిధి వసూలు చేయాలని 11 గ్రామాలలో పరికోత ద్వారా నిధి సేకరించాలని తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ సమావేశం కార్యక్రమం తీసుకున్నది

ఈ సమావేశం యీ నెల 6 న పండితపేటలో శ్రీ బండారి లక్ష్మణస్వామి అధ్యక్షతన జరిగింది.

ఖరీఫ్ రేట్లపై కరవ్రతం వేసి 4 దఫాలుగా 43 గ్రామాలలో ప్రచారం సాగించాలని, ఎరిపిడ, తాపీశ్వరం, ద్వారపూడి నర్సిపూడి, ఆలమూరు, కొత్తూరు, చేకి, అచ్చుతాపురం కపిలేశ్వరం, పెనికేడు, బండిక, తదితర గ్రామాలలో పరికోతల ద్వారా నిధి సేకరించాలని నిర్ణయించారు.

ఈ నెలాఖరులోగా వివిధ గ్రామాల్లో కూలిదండు పంచాయతీ 40 చేర్పించాలని నిర్ణయించారు

కార్యదర్శి శ్రీ మేడిపట్టి సత్తిరాజు సంఘ కార్యకలాపాలపై వివరిక నివ్వగా

నిధి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యక్రమం

నిధి తాలూకాలో పరికోతల ద్వారా కమ్యూనిస్టు పార్టీ నిధి సేకరణకు 26 గ్రామాలనుండి 150 కూలీలు పరికోతకోయాలని తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశంలో సమితి సభ్యుల బాధ్యతలు నిర్ణయించారు.

తొలిరోజుగా కోత కోసి నిధి సమర్పించిన గూడపాడు గ్రామకష్టజీవులను యీసమావేశం అభినందించింది,

శ్రీమతి పండుసాల రుక్మిణమ్మ అధ్యక్షతన జరిగిన యీ సమావేశం ముందుగా యిటీవల మృతిచెందిన నిధి తాలూకా రైతు సంఘ స్థానములో ఒక రైతు కోసేడు సత్యనారాయణకుటుంబానికి జోహార్లర్పించింది రాయితీలో వుంటున్న వారికుటుంబానికి సానుభూతి తెలిపింది

అక్టోబరు విప్లవార్షికోత్సవం పందర్భంగా పల్లెలలో పెద్ద బహిరంగ సభ, మరో 5 చోట్ల సభలు, గ్రామాలలో గ్రూపు మీటింగులు జరిపాలని తాలూకాలో రు 5 వేలకు లెగ్గకుండా సాహిత్యం అమ్మాలని బాధ్యత స్వీకరించారు.

తణుకు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ నిర్ణయం

తణుకు తాలూకా గ్రామాలలో 40 ఎకరాల పరికోత రు 1000 కూలీల అమ్మకం ద్వారా నిధిని సేకరించాలని తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల సమావేశం నిర్ణయించింది

శ్రీ సంపర శేషగిరిరావు అధ్యక్షతన తణుకులో వి కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంలో జరిగిన యీ సమావేశంలో నిధి సేకరణ కార్యక్రమం పూర్తి చేసేందుకు కార్యకర్తలు ఉత్సాహంతో బాధ్యతలుకూడా స్వీకరించారు.

తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ పులేశ్వరరావు కనిన చేతన తణుకు, పరికోతల సందర్భంగా అధిక కూలి సాధనకై పోరాటం గురించి వివరించారు. శ్రీ సంపర శేషగిరిరావు దేశరాజకీయ సాంఘిక పరిస్థితులు, ఐక్యపోరాటం అవశ్యతెలియజేశారు.

పెన్షన్ సర్వీసు ఉద్యోగులుగా పరిగణించాలి

ఇరిగేషన్ అస్కర్ల విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 11

పీటిపాడులో జరిగిన "ఇరిగేషన్ అస్కర్లమ" పెన్షన్ సర్వీసు ఉద్యోగులుగా పరిగణిస్తూ ఉత్తర్వులు ప్రకటించాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి ఇరిగేషన్ అస్కర్ల అసోసియేషన్ విజ్ఞప్తి చేస్తున్నది. అస్కర్లమ జాయపు ఉద్యోగులుగా గుర్తిస్తూ ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం 1 2 1951 తేదీన జి. ఓ. యం. యస్. నెం. 455 ను జారీచేసింది.

అస్కర్లకు పెన్షను పథకం వర్తించక పోయినందున ముఖ్యమంత్రి గతంలో విజ్ఞప్తి చేసినప్పుడు ప్రభుత్వ అధికారులకు ఉత్తర్వు చేయడం కూడా జరిగింది. 1976 డిసెంబరు 27 వ తేదీన ప్రభుత్వాధికారుల ఛీఫ్ ఇంజనీర్ల జరిపిన సమావేశంలో వీరి న్యాయ సమ్మతమయిన కోర్కెను పరిశీలించి ఎకగ్రీవంగా తీర్మానించారు. అప్పటి నుండి ఇంతవరకు ప్రభుత్వ ఉత్తర్వులు మాత్రం జారీ కాలేదు కనుక వెంటనే కనీసం దీపావళి కానుకగానైనా ఈ న్యాయమయిన కోర్కెను ఆమోదిస్తూ, ఉత్తర్వులు వెంటనే జారీ చెయ్యాలని ముఖ్యమంత్రికి బాధ విజ్ఞప్తి చేశారు.

అప్రెంటిస్‌ల పికెటింగ్

నవంబరు 16వ తేదీన

హైదరాబాద్, నవంబరు 15

ఉద్యోగ గ్యారంటీ తదితర తమ న్యాయమైన హక్కుల సాధనకై ఆంధ్రప్రదేశ్ అప్రెంటిస్‌ల సంఘం ఆధ్వర్యాన నవంబరు ౧౬ వ తేదీన ప్రారంభమైన నిరాహార దీక్షలు నేటికి 43వరోజుకు చేరుకొన్నాయి ప్రభుత్వనిర్లక్ష్యాన్ని నిరసిస్తూ 16 తేదీన ఇక్కడి పెద్ద ఎత్తున పికెటింగ్ నిర్వహించనున్నట్లు అధ్యక్షులు శ్రీ ఎ. వి. సత్యనారాయణ తెలిపారు రాష్ట్రంలో మొత్తం 15 వేలమంది అప్రెంటిస్‌లు వున్నారు జిల్లాల నుండి కూడా వచ్చి రాజధానిలో 16వ తేదీ పికెటింగ్ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.

రేడియో

గురువారం - నవంబరు 17

శక 1899 కార్తీక 26

హైదరాబాదు—ఎ

ప్రసారము I

6 00 వందేమాతరం 6.55 జీవన స్రవంతి, 7.30 సంస్కృత కవితవరం, 7 45 చిత్రసీమ 8 30 యామిని వరలక్ష్మి : గానం, 9 00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11 30 ప్రాథమిక పాఠశాలలకు. 11.45 ఉన్నత పాఠశాలలకు, 12 05 ఎమ్ ఎస్. మహదేవన్ : గానం, 1.00 చిత్రసీమ, 2.10 హైస్కూళ్ళకు, 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 వాద్యసమ్మేళనం, 8.00 నాటిక, 8 45 జానపద గేయాలు, 10.00 రేడియో సంగీత సమ్మేళనం, 11.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I

5.55 వందేమాతరం, 6.55 జీవన స్రవంతి, 7.45 చిత్రతరంగిణి, 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.30 ప్రాథమిక పాఠశాలలకు, 11.45 ఉన్నత పాఠశాలలకు 12.05 మునుగోటి చిన వెంకటేశ్వర్లు: నాదస్వరం, 1.10 చిత్రతరంగిణి, 2.10 హైస్కూళ్ళకు, 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 చిత్రతరంగిణి. 8.00 నాటిక, 8.15 యువవాణి, 9.15 టి. బుల్లయ్య : ప్రసంగం, 9.30 శాస్త్రీయ సంగీతం, 10.00 రేడియో సంగీత సమ్మేళనం, 11.30 ప్రసార సమాప్తి.

టెలివిజన్

17-11-77 గురువారం

రాత్రి గం. 7.00 స్వాతంత్ర్య పథం (ఫిల్మ్ డివిజన్ డాక్యుమెంటరీ)

7.15 ఆరోగ్య భాగ్యం (ఆరోగ్య బులెటిన్)

7.30 "మెట్టవందలం" టెలివిజన్ న్యూస్ సమాచార్

7.45 "దశావతారం" రత్న పాణి డాన్స్.

5 వ వార

ON THE GREAT OCTOBER

REVOLUTION AND PATRIOTIC WAR

On the Great October Socialist Revolution	Lenin	Rs. Ps. 2-00
Articles and Speeches on Anniversary of the October Revolution		0-65
The Beginning of Revolution in Russia		0-25
The Great October Revolution and Intelligentia		3-25
The Young in the Revolution		3-00
Through the Russian Revolution	Williams, A	1-80
Reminiscences of Kremlin Commandant	Malkov, P	5-40
The Socialist Revolution-Facts and Fiction		0-40
As the People Willed		1-40
The Battle of Kursk		7-50
Moscow-Stalingrad 1941 - 1942		5-50
The Great March of Liberation	I. S. Konov	5-00
Soviet Peace Efforts on the Eve of the World War II		7-30
Roads to Victory		8-00
How Wars End		7-00
The Soviet School Courage of War Craft	Ruban, M	3-50
Wars and Population	Vrunis, B	4-00
On Defence of Socialist Motherland		0-30

AVAILABLE AT ALL OUR BRANCHES AND EXHIBITION STALLS

Visalaandhra Publishing House
Chandram Buildings
Vijayawada-520 004

BRANCHES

Visalaandhra Book House
Vijayawada, Visakhapatnam Tirupati, Warangal, Hyderabad, Anantapuram.

తేడా లేకుండా విడుదల!

ఈదిగువకేంద్రములలో ఉదయం ఆటతోప్రారంభం!

విజయవాడ	....	వేనక (35ఎం ఎం. ఎ/సి)
విజయవాడ	....	శ్రీ మారుతి సినిమా
గుంటూరు	....	శేష్‌మహల్
విశాఖపట్టణం	....	దసపల్లా చిత్రాలయ
విశాఖపట్టణం	....	పరమేశ్వరిపిక్చర్ ప్యాలెస్
కాకినాడ	....	విజయాటాకీస్
అమలాపురం	....	లీలామహల్
రాజమండ్రి	....	విజయాటాకీస్
కొవ్వూరు	....	గోపి థియేటర్
ఏలూరు	....	శ్రీ పాండురంగా
భీమవరం	....	శ్రీ గోవర్ధన్
గుడివాడ	....	నీలామహల్
మచిలీపట్టణం	....	వి. హెచ్. లక్ష్మీటాకీస్
తెనాలి	....	గెయిటి థియేటర్
నెల్లూరు	....	న్యూటాకీపిక్చర్ ప్యాలెస్

★ ★ ★

తిరుపతి	....	ప్రతాప్‌టాకీస్
కర్నూలు	....	విక్టరీటాకీస్
అనంతపూర్	....	సంగమేష్‌టాకీస్
ప్రొద్దుటూర్	....	శాయిబాబాపిక్చర్ప్యాలెస్
కడప	....	రహత్‌టాకీస్

★ ★ ★

హైదరాబాద్	....	సాగర్
హైదరాబాద్	....	అప్సర
హైదరాబాద్	....	సుదర్శన్ 70 ఎం. ఎం. (ఉదయం ఆటలు)
సికింద్రాబాద్	....	ప్యారడైజ్
వరంగల్	....	లక్ష్మీటాకీస్



సుఫలతో
మీపైరు సింగారం మీచేను బంగారం

సుఫల 20:20:0/15:15:15

సుఫల - కాంప్లెక్స్ ఎరువు గుళ్ళు గుళ్ళుగా పైరు మొక్కలను అంటిపెట్టుకొని వుండి విత్తినప్పటినుంచి కోత వరకూ సరైన పోషణ అందజేస్తుంది

సుఫల - ఎరువులో తూసారతను పెంపొందించుటకు, అధికోత్పత్తిని సాధించుటకు కావలసిన నత్రజని, భాస్వరము, పొటాష్‌లు ఉన్నవి.

సుఫల - ఎరువులోవున్న ఉపపోషక పదార్థములైన కాల్షియం మెగ్నీషియం మరియు సల్ఫర్ ప్రధానపోషక పదార్థముల వినియోగతను పెంచును

సుఫల - అన్నిరకములకు . అన్నిపైరులకు అనువైన ఎరువు

విక్రయదారులు.

ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

ఎ పి మార్కెటింగ్ రీజనల్ ఆఫీస్, ఫతేమైదాన్‌రోడ్, హైదరాబాద్-500 004.

Kalpa/FCI/77/2

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ప్రింటరు అండ్ పబ్లిషరు ౮, వెంకటేశ్వరరావు, ఎడిటరు పి. రామచంద్రారావు, ముద్రణ . విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ 520004 R No. 3118/57.